శ్రీవారి పాదాల చెంత వేడుకగా ఛత్రస్థాపనోత్సవం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలోని నారాయణగిరి శ్రీవారి పాదాల చెంత బుధవారం ఛత్రస్థాపనోత్సవం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీవారి పాదాల వద్ద టిటిడి అర్చక బృందం ప్రత్యేకంగా అలంకరించిన గొడుగును ప్రతిష్టించారు.ముందుగా తిరుమల శ్రీవారి ఆలయంలో రెండో గంట తర్వాత పూజ సామగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగుతో మంగళవాయిద్యాల నడుమ ఆలయ మాడ వీధుల గుండా మేదరమిట్టకు చేరుకున్నారు. అక్కడి నుండి నారాయణగిరికి విచ్చేశారు. ముందుగా శ్రీవారి పాదాలకు

2లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 07 ఆగస్టు 2025 8 పేజీలు

శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ జరిగింది.ఈ సందర్భంగా ఉదయం యాగశాలలో హెూమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. ఆ తరువాత సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం వేద ఘోష, మంగళవాయిద్యాల నడుమ శ్రీవారి మూలవర్లకు, ఉత్సవ మూర్తులకు, జయవిజయులకు, గరుడాళ్వారుకు, వరదరాజస్వామివారికి, వకుళమాత అమ్మవారికి, ఆనంద నిలయం, యాగశాల, విష్వక్సేనులవారికి, యోగనరసింహస్వామి వారికి, భాష్యకార్లకు, పోటు తాయారుకు, ధ్వజస్తంభం, బలిపీఠం, శ్రీభూవరాహస్వామివారికి, శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి పవిత్రమాలలు సమర్పించారు.అనంతరం సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 8 నుంచి 11 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు

2లో

గ్రామాలకు మౌలిక వసతులకల్పనపై దృష్టిపెట్టాలి

పెండింగ్ పనులు నెల రోజుల్లో పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు కనీస సౌకర్యాలు కల్పనకు కృషి చేయాలని, 15 ఆర్థిక కమిషన్ నిధులు జిల్లా పరిషత్ సాధారణ నిధుల కింద తాగునీటి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధితఅధికారులను ఆదేశించారు. బుధవారం జడ్పీ కార్యాలయంలోనే ఎన్టీఆర్ సమావేశం మందిరంలో జిల్లాలోని 15 ఆర్థిక సంఘం ద్వారా వివిధ మండలాలకు వచ్చిన నిధులను, మండలాలలో వివిధ అభివృద్ధి పనులు ఎలా చేపడుతు న్నారు, వివిధ మండలాలలో పనులు ఎలా జరుగుతున్నాయని వాటిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రవి ప్రకాష్ నాయుడు, ఎస్. ఈ ఆర్డబ్ల్యూఎస్ విజయ్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ ఎస్. ఈ చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీడీవోలతో, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు, ఆర్డబ్లూ ్యఎస్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 15 వ ఆర్థిక కమిషన్ నిధులు జిల్లా పరిషత్ సాధారణ నిధుల కింద గ్రామాలలో తాగునీటి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. హౌసింగ్ కాలనీలలోలేఔట్లలో సమస్యలు ఉన్నట్లయితే వాటినిఎంపీడీవోలు తాసిల్దార్లతో సమన్వయంచేసుకొని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఎంపీడీవోలు మండల స్థాయిలో పలు అభివృద్ధి పను లకు నివేదికలు తయారు చేసి జడ్పీ సీఈఓకుసమర్పించాలని తెలిపారు. ఎన్టిఆర్ హౌసింగ్ నిర్మాణాలలో మౌలిక వసతులుఖచ్చితంగా ఉండాలని అందుకు సంబంధించిన శాఖ అధికారులు త్వరితగతిన పనులు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాలలో ఏమైనా పనులు జరగకపోతే అట్టి వాటి వివరాలను జడ్పి సీఈఓ కుతెలియజేసి నివేదిక సమర్పించాలన్నారు. ఇంకో నెలలోపు పనులన్నీ పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన డేటా క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను లేఖ రూపంలో జడ్పి సీఈఓకు అందజేయాలని తెలిపారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాలకు సంబంధించి పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన పనులలో రూ.146 కోట్ల అంచనా విలువగల 204, ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా త్రాగునీటికి సంబంధించి రూ.93.17 కోట్ల అంచనా విలువగల 257 పనులు పెండింగ్ లో ఉన్నాయని, నిర్దేశిత కాలంలోపు పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రపంచంలో విద్యార్థులు

జ్ఞాన సముపార్జనకు ఆసక్తి చూపాలి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - చిత్తూరు: నేటి వైజ్ఞానిక ప్రపంచంలో విద్యార్థుల్లున సముపార్జనకు ఆసక్తి చూపాలనిలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం చిత్తూరు లోని సీతమ్స్ కళాశాలలో నిర్వహించిన నేషనల్ స్పేస్ డే కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఆర్ ఎల్ డైరెక్టర్ డా.అమిత్ కుమార్ పాత్రా, షార్ జీఎం కృతివాసన్, కళాశాల ప్రిన్సిపల్ వెంకట చలపతి, కళాశాల సెక్రటరీ బద్రీ నారాయణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2023వసంవత్సరంలో చంద్రయాన్ -3 ని విజయవంతంగా ప్రయోగించిన సందర్భంగా నేషనల్ స్పేస్ డే కార్యక్రమం జరుపుకుంటున్నామని తెలిపారు. రెండు రోజులు నిర్వహించ నున్న ఈకార్యక్రమంలోదాదాపు2,000మంది విద్యార్థులు

2లో

టీటీడీ కళాశాలలో అడ్మిషన్ పొందిన

ప్రతి విద్యార్థికి హస్టల్ వసతి కల్పించాలి

- టిటిడి విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీచేయాలి
- కమ్యూనిస్టుల పట్ల టిటిడి చైర్మన్ అహంకార, నిర్లక్ష్య పూరిత వైఖరి విడనాడాలి
- ప్రజల అభిప్రాయాలను వినలేని టిటిడి చైర్మన్‌ని తక్షణమే తొలగించాలి
- సిపిఐ నగర కార్యదర్శి, జల్లా విశ్వనాథ్

విశాలాంధ్ర - తిరుపతి : ఎంతో ఘన చరిత్ర గలిగిన టీటీడీ అనుబంధ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వస్తుంది కల్పించాలని సిపిఐ నగర కార్య దర్శి జల్లా జల్లా విశ్వనాథ్ డిమాండ్ చేశారు. ఈరోజు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో పద్మావతి జూనియర్ కళాశాల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుకి వినతి పత్రం అందజేయడం జరిగి ంది. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ్ మాట్లా డుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన టిటిడి అనుబంధ జూనియర్ కళా శాల నందు అడ్మిషన్లు పొంది రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు వారికి హాస్టల్ పరిస్థితి కల్పించకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రాయలసీమ ప్రాంతం వివిధ జిల్లాల నుంచి రావడం వలన బయట ప్రైవేట్ హాస్టల్లో

2లో

ఛత్రస్థాపనోత్సవం

(మొదటి పేజీ తరువాయి) తిరుమంజనం చేపట్టారు. అలంకారం, పూజ చేసి నైవేద్యం సమర్పించారు. వేదపారాయ ణదారులు ప్రబంధ శాత్తుమొర నిర్వహించారు. ఆ తరువాత భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.తిరుమల ఏడుకొండల్లో అత్యంత ఎత్తయిన నారాయణగిరి శిఖరంపై కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామివారు మొదటగా కాలు మోపినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ద్వాదశి నాడు ఛత్రస్థాపనోత్సవం నిర్వహించారు.ఈ ఉత్సవానికి మరో నమ్మకం కూడా ఉంది. సాధారణంగా ఈ కాలంలో గాలులు ఎక్కువగా వీస్తాయి. నారాయణగిరి శిఖరం ఎక్కువ ఎత్తులో ఉండడంతో మరింత ఎక్కువగా గాలులు వీస్తాయి. ఈ గాలుల నుంచి ఉపశమనం కల్పించాలని వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్టిస్తారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ

(మొదటి పేజీ తరువాయి) జరుగనున్నాయి.పవిత్రోత్సవాలు తిరుమలలో 15-16 శతాబ్దాల వరకు జరిగినట్లు ఆధారాలున్నాయి. 1962వ సంవత్సరం నుంచి దేవస్థానం ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది.చారిత్రక ఆధారాల ప్రకారం శ్రీస్వామివారి ఉత్సవమూర్తులకు కావలసిన పవిత్రాలు చేయడానికిగాను శ్రేష్టమైన జాతి పత్తి మొక్కలను అత్యంత పవిత్రమైన దైవమొక్కగా భావించే తులసి పెంచడానికి ఉపయోగించే పెరటి భూమిలో పెంచడం విశేషం. పవిత్రాలను తయారు చేయడానికి 20 మూరల పట్టుదారం గానీ లేదా 200 మూరల నూలుదారం గానీ ఉపయోగిస్తారు. ఈ దారాలకు తెలుపుతో పాటు నలుపు, ఎరుపు, ఆకుపచ్చ, పసుపుపచ్చ రంగులు అద్దకం చేస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ ప్రధాన అర్చకులు, డెప్యూటీ ఈవో లోకనాథం ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

జ్ఞాన సముపార్జనకు ఆసక్తి చూపాలి

(మొదటి పేజీ తరువాయి) పాల్గొంటారన్నారు. ప్రపంచం సాంకేతిక మయం అయిందని, వైజ్ఞానికప్రపంచంలో ఇమడాలంటే విద్యార్థులు తరగతి గదులలో విద్యతో పాటు అదనంగ్నానాన్ని సంపాదించుకోవాలన్నారు. విద్యార్థులు 9 వ తరగతి నుండే అదనంగ్నానంసంపాదించు కోవడానికి ఆసక్తి చూపాలన్నారు. అందుకు అవసరమైన సమాచారం పుస్తకాలతో పాటు ఇంటర్నెట్ ద్వారా కూడా తెలుసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నేషనల్ అటామిక్ రీసెర్చ్ లాబొరేటరీ సహకారంతో విద్యార్థులకు త్వరలో 50 రోజుల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అంతరిక్షపరిశోధనల గురించి తెలియని అంశాలనుతెలుసు కోవడానికి విద్యార్థులకు ఈకార్యక్రమంఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం షార్ జీఎంకృతివాసన్,మాట్లాడుతూ ఇటీవల జి ఎస్ ఎల్ వి-ఎఫ్16 ప్రయోగం విజయవంతం అయిందని తెలిపారు ఇస్రో చరిత్రలో ఈ ప్రయోగం ఒక మైలురాయిగా నిలిచిందని తెలిపారు, రాబోయే రోజులలో చంద్రయాన్-4 ప్రయోగానికి శ్రీకారం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పలువురు వ్యక్తులు అంతరిక్ష ప్రయోగాలు లక్ష్యాలు వాటిని విశిష్టత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి) ఉండలేక ,ఫీజులు చెల్లిం చలేక టీసీలు తీసుకొని వెనక్కి వెళ్ళిపోతున్న టీటీడీ యాజమాన్యం వారిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వందలాది మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు వివిధ ప్రజా ప్రతినిధుల ఎమ్మెల్యే లేఖలను పట్టుకొని కాళ్ళు అరిగేలా టీటీడీ ఏడి బిల్డింగ్ చుట్టూ తిరుగుతున్న వారికి వసతి కల్పిస్తారో లేదో చెప్పలేనటువంటి దుస్థితిలో టీటీడీ ఉన్నారు. టిటిడి విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయడానికి కాలయాపన చేస్తున్నారని తక్షణమే వాటినే భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు గారికి వినతి పత్రం అందజేస్తుంటే వారు అహం కారపూ రితంగా నిర్లక్ష్యపూ రితంగా వినతి పత్రం తీసుకొని కమ్యూనిస్టుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ కమ్యూనిస్టులు ఇలా పోరాటాలు చేసుకుంటూ పోతే అధికారంలోకి రాలేరని, కమ్యూని స్టులను టీటీడీలోనికి అనుమతించకూడదు అనే నిర్లక్ష్య ధోరణితో మాట్లాడడం సరైనది కాదని హెచ్చరించారు. కమ్యూ నిస్టులు పేద ప్రజల కోసం ,శ్రామిక వర్గ జనం కోసం, కుల మతా లకు అతీతంగా, ధన రాజకీయాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నా రని మీలాగా కులాన్ని అడ్డుపెట్టుకొని ధన రాజకీయాలు చేయలేదని హెచ్చరించారు. రాజకీయాన్ని అడ్డం పెట్టుకొని చైర్మన్ పదవిని తీసు కొని, ప్రజా సమస్యలు వినలేని స్థితిలో ఉన్న నీవు తక్షణమే చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీ దుర హంకార మాటలు తగ్గించుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు ,భక్తులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. రాధాకృష్ణ, నగర కార్య వర్గ సభ్యులు ఎన్ శివ, కేవై రాజా, ఆర్. బలరాం, మహేంద్ర, గోవి ంద్ స్వామి, రామచంద్రయ్య, వెంకటేష్,ప్రమీలమ్మ ,పార్వతి, మునీ శ్వర్,విక్రమ్ ,పూర్ణ,హరికృష్ణ ,వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యాభ్యాసంలో ముందుకు సాగండి

విశాలాంధ్ర -సత్యవేడు:ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యాభ్యాసంలో ముందుకు సాగాలని తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి కోరారు.బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి అధ్యక్షతన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా జెఎల్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రవి హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదవగలిగితే భవిష్యత్తు బంగారు బాట అవుతుందన్నారు.అయితే విద్యాభివృద్ధిలో అనుకున్న లక్ష్యాలు సాధించాలంటే నిరంతర శ్రమ,పట్టుదల అవసరమన్నారు.ప్రధానంగా ప్రతిరోజు అధ్యాపకులు బోధిస్తున్న పాఠాలను శ్రద్ధగా విని ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రధానంగా సీనియర్ విద్యార్థులను స్ఫూర్తిదాయకంగా తీసుకొని వారి అడుగుజాడల్లో జూనియర్ విద్యార్థులు నడవాలన్నారు.ఎవరైతే క్రమశిక్షణతో విద్యఅభ్యసిస్తారో వారు ఉత్తమ ఫలితాలు సాధించడం ఖాయమన్నారు. ఈ నేపథ్యంలో కళాశాల ఆడిటోరియం షెడ్డుకు చుట్టూ పిట్టగోడ నిర్మించి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్నారు.తదనంతరం క్రికెట్,వాలీబాల్, మ్యూజికల్ చైర్,కబడీ, తదితర పోటీల్లో గెలుపొందిన 56 మంది విద్యార్థులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేట్ జనరల్ సెక్రెటరీ రవితో కలిసి ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి బహుమతులను ప్రధానం చేశారు.అనంతరం ఫ్రెషర్స్ డే ను పురస్కరించుకొని పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగింది. విద్యార్థులందరూ సాంస్కృతిక కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ఆనందించారు.ఈ క్రమంలో జేఎల్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రవికి అధ్యాపక బృందంతో కలిసి ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి సాలువా కప్పి సన్మానించారు.

గూడూరును జిల్లా చేయాలి లేదా నెల్లూరు జిల్లాలో కలపాలి

విశాలాంధ్ర - గూడూరు: గూడూరును జిల్లాగా చేయాలని క్రీడాకారులు, వాకర్స్ ర్యాలీగా ప్రదర్శన చేయడం జరిగింది.. ఈ సందర్భంగా వేగూరు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎలక్షన్ లో భాగంగా ప్రచారానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , లోకేష్ బాబు , బాలకృష్ణ గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.. వారు చెప్పినటువంటి అన్ని పథకాలు అమలు పరుస్తూ ఉన్నారు .అదేవిధంగా వారు ఇచ్చిన హామీ మేరకు గూడూరు ను నెల్లూరులో జిల్లాలో కలపాలని తెలిపారు. శాసనసభలో మన ఎమ్మెల్యే గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలపాలని ప్రతిపాదించినప్పుడు అసెంబ్లీలో ఉన్నటువంటి విద్యాశాఖ మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు అన్నారు. ప్రత్యేక జిల్లాలు ఏర్పాటు చేసే ఆలోచన ఉన్నట్లయితే గూడూరు ను జిల్లా చేసినట్లయితే గూడూరులో ప్రధానంగా రైల్వే డివిజన్, రెవెన్యూ డివిజన్, నిమ్మకాయల వ్యాపారం ఉన్నాయన్నారు. చిల్లకూరు మండలం పారిశ్రామిక రంగంలో ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబునాయుడు, లోకేష్ ఇచ్చిన హామీ మేరకు గూడూరును నెల్లూరు జిల్లాలో కలవవలసిందిగా కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, పీవీకే శర్మ, సుమన్ రెడ్డి, కోటేశ్వరరావు, మస్తాన్, సాయి, మునీఫ్, శశిధర్, మొబైల్ రాజా, ప్రసాద్, చిన్నారావు, రజనీకాంత్, హగ్గయ్య, సందీప్, ఇమ్రాన్ ఇతర క్రీడాకారులు వాకర్స్ పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన తెప్పోత్సవం

-పురవీధుల్లో ఊరేగిన శ్రీసీతా కోదండ రాములవారు

విశాలాంధ్ర - కార్వేటినగరం: సంస్థానాధీశుల ప్రసిద్ధి కార్వేటినగరంలో వెలసి ఉన్న సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో టీటీడీ ఆధ్వర్యంలో బుధవారం తెప్పోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమైయింది. ఈ సందర్భంగా ఆలయ ఆవరణంలో వెలసి ఉన్న సీతా సమేత శ్రీ కోదండరాముల వారిని వేకువ జామున సుప్రభాత సేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాల, అర్చన వంటి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి మూల విరాట్టు పట్టు వస్త్ర సుగంధర భరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు ధర్శన భాగ్యం కల్పించారు. ఉదయం 9 గంటలకు శ్రీసీతాకోదండరాముల వారి ఉత్సవ విగ్రహాలతో పాటు లక్ష్మణ, ఆంజనేయ స్వామివారి విగ్రహాలకు వేద పండితులు వేద మంత్రాల నడుమ పాలు, పెరుగు, తేనే, పసుపు, చందనం, నారికేళీ జలాలు వంటి సుగంధ ద్రవాలతో తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై కొలువు దీర్చి పుర వీధుల్లో మంగళవాయిద్యాల నడుమ పుర వీధుల్లో వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సంస్థానాధీశులు నిర్మాణం చేపట్టి స్కంధ పుష్కరిణీలో టీటీడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెప్పపై స్వామివారిని ప్రతిష్టించి మేళ, తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా తెప్పోత్సవం నిర్వహించారు. స్వామివారు తెప్పపై విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సురేష్‌కుమార్, వేద పండితులు శబరీష్, రమేష్, గోపాలాచారి, షరాబ్ బాబుసురేష్, టీటీడీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

అమ్మా.. చాముండేశ్వరీ.. చెవిరెడ్డిని కాపాడు తల్లీ..!

కొబ్బరికాయలు కొట్టిన వైఎస్ఆర్‌సీపీ నేతలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :"అమ్మా.. శక్తి చాముండేశ్వరీ.. అక్రమ కేసులో జైలుకు వెళ్లిన చెవిరెడ్డిని కాపాడు తల్లీ.. ఆయనను అక్రమంగా నిర్బంధించి 50 రోజులు గడిచింది.. ఆయన ఆరోగ్యం కాపాడి త్వరగా బయటకు వచ్చేలా అనుగ్రహించు.. తల్లీ" అంటూ చంద్రగిరి నియోజకవర్గంకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కొబ్బరికాయలు కొట్టి ప్రార్థించారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట సమీపంలోని శ్రీశక్తి చాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో బుధవారం చెవిరెడ్డి భాస్కర్ రెడ్ పేరిట అర్చన చేయించి అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం ఆలయం ముందు అమ్మవారికి 216 కొబ్బరికాయలు కొట్టి తమ నాయకుడు చెవిరెడ్డి త్వరగా బయటకు రావాలని ప్రార్థించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. జగన్మోహన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. సీఎం.. డౌన్.. డౌన్.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ తప్పుడు కేసులో చెవిరెడ్డిని నిర్బంధించి 50 రోజులు గడిచిపోయాయని, ఆయన ఆరోగ్యం బాగుండాలని, అక్రమ కేసులో ఆయనకు త్వరగా బెయిల్ రావాలని అమ్మవారిని ప్రార్థించామన్నారు. కులం, మతం, పార్టీ, ప్రాంతం అన్న బేధాలు లేకుండా అందరికీ మంచి చేసిన చెవిరెడ్డిని జైలు గోడలు మధ్యన బంధించడం దుర్మార్గమన్నారు. చెవిరెడ్డి వంటి నాయకుడు ఈ రాష్ట్రంలో లేరన్న నిజం ఆయన గురించి బాగా తెలిసిన వారికి అర్థమవుతుందన్నారు. ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునే మనస్సున్న నాయకుడు చెవిరెడ్డి మాత్రమేనన్న నిజం ఈ నియోజకవర్గంలో ఎవ్వరిని అడిగినా చెబుతారన్నారు. చెవిరెడ్డిని తప్పుడు కేసులో ఇరికించి జైలు గోడలు మధ్యన బంధించినంత మాత్రాన ఆయన పేరును జనం మరువరన్న విషయం కూటమి పెద్దలు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. చెవిరెడ్డిని విడుదల చేసేంత వరకు తాము పోరాడుతూనే ఉంటామని, ఈ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఎండగడతామని హెచ్చరించారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ వెళ్లి చెవిరెడ్డిపై పెట్టిన అక్రమ కేసును వివరించి కూటమి పెద్దల కుట్రలు బయటపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు మునీశ్వరరెడ్డి, ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, నల్లందుల సుధాకర్ రెడ్డి, ఆర్సీపురం జడ్పీటీసీ ఢిల్లీ రాణి, భానుకుమార్ రెడ్డి, దామినేటి కేశవులు, చిలమంద మునిక్రిష్ణ, చిన్ని యాదవ్, కొటాల చంద్రశేఖర్ రెడ్డి, ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, సింహాల మోహన్, నాగార్జున రెడ్డి, హేమేంద్ర కుమార్ రెడ్డి, మల్లం చంద్రమౌళిరెడ్డి, పాకాల ఎంపీపీ లోకనాథం, చెంగల్ రెడ్డి, నంగా నరేష్ రెడ్డి, కఫిలేశ్వర రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, చెంచుమోహన్ యాదవ్, మొక్కల భారతి, నాగభూషణమ్మ, మన్నూరు లక్ష్మీ శివ, శెల్వం, శివశంకర్ రాజు, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, ఉమాపతి, సుధాయాదవ్, మస్తాన్, ఒంటి శివశంకర్ రెడ్డి, బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, కోటీశ్వరరెడ్డి, దేవరాజులు రెడ్డి, భాస్కర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, రాజేష్, జోగి మోహన్ లతో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాస్ పోర్ట్ దారిపోయినది

M.యోగానంద్ s/o M.మునిరాజ నాయుడు, వయసు 40 సం.లు, Door no 7-0, నజీగాయ్య గారి గ్రామం చంద్రగిరి మండలం తిరుపతి జిల్లా అయిన నా HYDA35121104 నెంబర్ గల పాస్ పోర్ట్ చంద్రగిరి బస్టాండ్ లో జారిపోయింది. నా ఆధార్ నం.7394 4430 4629. నా సెల్ నం.79814 97390. ఎవరికైనా దొరికితే నాకు సమాచారం ఇవ్వగలరు.

సాధారణ సర్వసభ్య సమావేశం వాయిదా

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభంలోనే సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు సమావేశానికి తాసిల్దార్ రాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో ఎన్నో రెవెన్యూ సమస్యలు ఉంటే వాటిని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకునేందుకు తాము ఇక్కడికి సమావేశానికి వస్తే తాసిల్దార్ రాకపోవడం పట్ల ఎంపీడీవోను ప్రశ్నిస్తూ సమావేశాన్ని వాయిదా వేయాల్సిందిగా డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు గతంలో కూడా సమావేశాలకు హాజరు కాకపోవడం పట్ల తామంతా ఈ నెల 18వ తేదీకి వాయిదా వేయాలని తీర్మానించినట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోప్రభు రావు, సర్పంచులు వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ అసిస్టెంట్ పనితీరుపై నివేదిక అందిస్తాం: ఏఎస్ డబ్ల్యూఓ

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని మాంబేడు గ్రామ సచివాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటసుబ్రహ్మణ్యం పనితీరుపై నివేదిక జిల్లా అధికారులకు అందిస్తామని నగిరి అసిస్టెంట్ సోషియల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసులు తెలిపారు. మాంబేడులో విచారణ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కొద్ది కాలంగా వెల్ఫేర్ అసిస్టెంట్ విధులకు డుమ్మా కొడుతున్నారని ఇదివరకే మూడు సార్లు స్థానిక ఎంపిడిఓ ద్వారా మెమోలు జారీ చేశారన్నారు. ఈ నేపథ్యంలో వెల్ఫేర్ డీడీ విక్రమ్ వారి ఆదేశాల మేరకు విచారణ చేశామని తెలిపారు. విచారణ నివేదిక జిల్లా అధికారులకు సమర్పిస్తామని తెలిపారు.

ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సమావేశం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర- చౌడేపల్లి: చౌడేపల్లి మండల తాసిల్దారు కు మర్యాదపూర్వకంగా ఎస్సీ ఎస్టీ కులాల నాయకులు కలిసి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మోనిటరింగ్ కమిటీ ప్రతినెల ఆఖరి శనివారం లేదా ప్రతినెల 30వ తేదీ జరిపించాలని అర్జీ సమర్పించారు ఈ కార్యక్రమంలో బహుజన సేవాసమితి చౌడేపల్లి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణమూర్తి పొదలపల్లి రమణ గంగాధర ఎమ్మార్పీఎస్ చౌడేపల్లి నాయకులు కాటిపేరి గోవిందు పందులపల్లి మనీ పాల్గొన్నారు.

డ్రాప్ అవుట్ విద్యార్థులను స్కూళ్లకు పంపండి

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం తీర్థం ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ లక్ష్మీపతి డ్రాప్ అవుట్ విద్యార్థులను స్కూళ్లకు పంపాలని విద్యార్థుల తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కే అపూర్వ డాటర్ ఆఫ్ కే వెంకటేష్, ఈ సంవత్సరం 8వ తరగతి తమస్కూలు నందు చదువుతుండగా మధ్యలో స్కూలు మానేయడం జరిగినది. ఈ విషయాన్ని గమనించిన హెడ్మాస్టర్ తదితర ఉపాధ్యాయులు విద్యార్థిని వద్దకు వెళ్లి స్కూలుకు ఎందుకు రావడం లేదు అని వివరణ కోరగా సంబంధిత విద్యార్థిని తల్లిదండ్రులు కొన్ని ఆర్థిక కుటుంబ సమస్యల వలన పంపలేకపోయామన్నారు. ఈ విషయమై విద్యార్థి తల్లిదండ్రులకు విద్య గురించి దాని వలన కలుగు లాభాల గురించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో వారు అపూర్వను స్కూలుకు పంపడానికి అంగీకరించారు. అనంతరం విద్యార్థినికి రావలసిన పుస్తకాలు బ్యాగు బూట్లు మధ్యాహ్న భోజన సౌకర్యం విద్యా దీవెన పథకం యొక్క అమలు కు కృషి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి లక్ష్మీపతి ఉపాధ్యాయులు వి మధుసూదనరావు,ఉదయబాబు, కే రాజశేఖర్,ఎం కౌసల్య,ఎంఆర్పి షేక్ షాబుద్దీన్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో లారీ డ్రైవర్ మృతి

విశాలాంధ్ర- తొట్టంబేడు: విద్యుదాఘాతంతో లారీ డ్రైవర్మృతి చెందిన ఘటన శ్రీకాళహస్తిలో బుధవారం చోటు చేసుకుంది. రెండవ పట్టణ పోలీసుల కథనం మేరకు పిచ్చాటూరు మండలం కీళ్లపూడి గ్రామానికి చెందిన చిరంజీవి(35) లారీ డ్రైవర్గా జీవనం సాగిస్తుంటాడు. ఈ నేపథ్యంలో రేణిగుంట నుంచి శ్రీసిటీకి కంటైనర్ను తరలిస్తుండగా పట్టణంలోని భక్తకన్నప్ప సర్కిల్ వద్ద విద్యుత్ తీగలు కంటైనర్కు తాకాయి. కిందకు దిగే ప్రయత్నం చేసిన చిరంజీవి విద్యుతషాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. 2వ పట్టణపోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రి మార్చూరీకి తరలించారు. ఘటనపై విచారణ చేపట్టారు.

టైలరింగ్‌తో ఉపాధికి చక్కటి మార్గం

బీసీ కార్పొరేషన్ ఇన్చార్జి ఈడి శ్రీదేవి

విశాలాంధ్ర -చిత్తూరు: మహిళలకు టైలరింగ్ చక్కటి ఉపాధి మార్గమని బీసీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఈడి శ్రీదేవి తెలిపారు. బుధవారం చిత్తూరు లో వెనుకబడి న తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో 90 రోజులపాటు మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని. ఇందులో 110 మంది మహిళలకు ఉచితంగా 90 రోజులపాటు కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం టైలర్ లకు మంచి డిమాండ్ ఉందని, అయితే ఈ రంగంలో కొన్ని మెలకువలు పాటిస్తే మరింతగా ఆర్థిక పురోభివృద్ధిని సాధించే అవకాశం ఉందన్నారు. అది తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలను సమకూర్చేరంగం టైలరింగ్ అని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టైలరింగ్ లో శిక్షణ పొందిన మహిళలు మరిన్ని మెలకువలు పాటించి ఈ రంగంలో రాణించాలన్నారు. అప్పుడే మార్కెట్లో పోటీని తట్టుకొని నిలబడతారని తద్వారా తాము ఉపాధి పొందడమే గాక మరి కొంతమందికి ఉపాధిని కల్పించవచ్చున్నారు. ఇందులో శిక్షణ పొందిన వారికి త్వరలోనే సర్టిఫికెట్లను అందజేస్తామని వివరించారు. ప్రభుత్వాలు కూడా ఇలాంటి ఉపాధి పొందే మహిళలకు చేయూతనివ్వడానికి అనేక పథకాలను ప్రవేశపెట్టాయని వీటిని సద్వినియం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ నాయుడు టైలరింగ్ లో శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

టాఫిక్ వలయంలో జయరాంరావు వీధి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా రహదారులు లేకపోవడంతో పాటు, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల వాహనాల యొక్క రద్దీ పెరగడంతో శ్రీకాళహస్తి పట్టణంలోని జయరాంరావు వీధి ట్రాఫిక్ వలయంలో చిక్కుకొని అటు వాహదారులు, పాదచారులు మరియు స్థానిక దుకాణ యజమానులు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా పెద్ద మశీదు వీధిలోని ఒక బిరియాని విక్రేత, ఒక శాఖాహార భోజన మెస్ మరియు ఇతర మోటారు వాహనాల దుకాణాల వద్దకు వచ్చే ఖాతాదారులు తమ వాహనాలను నడిరోడు పైనే పార్క్ చేయడం వలన తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోంది. అలాగే, జయరాంరావు వీధి ప్రధాన రహదారిలో ఉన్న యస్బీఐ మెయిన్ బ్రాంచ్, ఎల్ఐసి కార్యాలయాల వద్ద వాహనాల అస్తవ్యస్త పార్కింగ్ వలన అటు పాదచారులు, ఇటు వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులపై అస్తవ్యస్త పార్కింగ్ కు కారణమవుతున్న వ్యాపార, వ్యాపారేతర సంస్థల యజమానులకు తగు సూచనలు ఇచ్చి, ప్రజా జీవనానికి అంతరాయం కలగకుండా చూసుకోవడం ఎంతైనా అవసరం ఉంది మరి అధికారులు ఏ మేరకు చర్యలు చేపడుతారో వేచి చూడాల్సి ఉంది.

శ్రీసిటీ ఎస్ఐగా అరుణ్ కుమార్ రెడ్డి బాధ్యతలు

విశాలాంధ్ర- సత్యవేడు: శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా అరుణ్ కుమార్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు .రేణిగుంట ఎస్సైగా అరుణ్ కుమార్ రెడ్డి పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. శ్రీసిటీ ఎస్సైగా పనిచేస్తున్న హరిప్రసాద్ నెల క్రితమే విఆర్కు పంపడం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శ్రీసిటీ ఎస్ఐగా అరుణ్ కుమార్ రెడ్డి నియమితులైన నేపథ్యంలో ఆయన శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. అయితే గత సార్వత్రిక ఎన్నికల ముందు,వైసిపి ప్రభుత్వ హయాంలో శ్రీసిటీ ఎస్ఐగా అరుణ్ కుమార్ రెడ్డి పనిచేశారు. మళ్లీ అనతికాలానికే శ్రీసిటీ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా అరుణ్ కుమార్ రెడ్డిని నియమించడం పట్ల తెలుగు తమ్ములు కొందరు పెదవి విరుస్తున్నారు.

స్మార్ట్ మీటర్లు ను వెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర - గూడూరు : ప్రమాదకర స్మార్ట్ మీటర్లు ను వెంటనే రద్దు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశికుమార్ , సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జోగి శివ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని 5వ సచివాలయం వద్ద స్మార్ట్ మీటర్లు కు వ్యతి రేఖంగా ధర్నా చేపట్టారు. గూడూరు పట్టణంలోని అరుంధతీయ వాడ , అశోక్ నగర్ ప్రాంతాల్లో స్మార్ట్ మీటర్లు కు వ్యతిరేకంగా ఇంటింటికి వెళ్లి కర పత్రాలను పంపిణీ చేశారు. వెంటనే స్మార్ట్ మీటర్లను ఏర్పార్టును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఏ. ఐ.టి. యు.సి నియోజకవర్గ అధ్యక్షులు సి.వి.ఆర్ కుమార్, టీ. రామిరెడ్డి,అడ పాల ప్రసాద్ , ఎంబేటి చంద్రయ్య , మణి, మధు, చంద్ర మోహన్, బి.చంద్రయ్య , తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కమీషనర్

విశాలాంధ్ర-పూతలపట్టు : ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషనర్ దేవి గంజిమల పూతలపట్టు ఉన్నంత పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తన్నిఖీలలో భాగంగా ఉన్నత పాఠశాలలో వంటశాలను పరిశీలించి, విద్యార్థులకు తగు మోతాదులో సరైన భోజనం అందించడం లేదని వంట వారిపై మరియు ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులపై మండిపడ్డారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని వారికి సూచించారు. పర్యటనలో భాగంగా దేవి గంజిమల మాట్లాడుతూ నిన్నటి నుంచి చిత్తూరు జిల్లాలో పర్యటిస్తున్నామని స్కూల్స్,అంగన్వాడి సెంటర్స్, ఎంఎల్ఎస్ పాయింట్స్, రెసిడెన్షియల్ హాస్టల్, వెల్ఫేర్ హాస్టల్, కొన్ని పీహెచ్సీలు సందర్శించి ఇప్పుడు పూతలపట్టు ఉన్నత పాఠశాలలో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. రేపటి నుంచి తిరుపతి జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ డబ్ల్యూ నాగేశ్వరరావుతో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా ఎం జనార్దన్

విశాలాంధ్ర- కార్వేటినగరం : కార్వేటినగరం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా మాదిరాజు జనార్దన్ రాజును బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో మండల పార్టీ అధ్యక్షులు గాను, కృష్ణాపురం డ్యాం చైర్మన్ గాను, కార్వేటి నగరం ఎంపీపీ గాను పనిచేశారు. మండల టిడిపి పార్టీలో చాలా సంవత్సరాలు మంచి గుర్తింపు తెచ్చారు. దీంతో జీడి నెల్లూరు శాసనసభ్యులు వి ఎం థామస్ ఆయన పేరు ప్రతిపాదించారు. ఈ సందర్భంగా జనార్దన్ రాజు మాట్లాడుతూ జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్, అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, విద్యాశాఖ మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈయన నియామకం పట్ల పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

నూతన క్లాస్ రూమ్స్ ప్రారంభించిన విసి

(ఫోటో 54)

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ :తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విద్యావిభాగంలో బుధవారం విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి రెండు అత్యాధునిక తరగతి గదులను ప్రారంభించారు. ఈ వేడుకకు వైస్-ఛాన్సలర్, రిజిస్ట్రార్ కె.నారాయణరావు, అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్ ప్రొ.ఎన్.లతా, విభాగాధ్యక్షురాలు కె.కాదాంబిని, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ఎస్.దక్షిణామూర్తి శర్మ, విభాగాధ్యాపక సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేడుక తర్వాత,నూతనంగా విభాగంలో ప్రవేశించిన ఐ.టెప్, బి.ఇడి, ఎమ్.ఇడి మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతకార్యక్రమం నిర్వహించారు. విభాగం ద్వారా దీక్షారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల విద్యా ప్రయాణానికి ఒక మార్గాన్ని ఏర్పాటు చేస్తూ స్ఫూర్తిదాయకమైన స్వాగతమే ఈ దీక్షారంభ కార్యక్రమమని వి.సి వివరించారు. ఈ సందర్భంగా అందరికీ ప్రత్యేక శుభాశీస్సులు ఇచ్చారు.

మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుడులు: వ్యవసాయ అధికారి

విశాలాంధ్ర - ఓజిలి: వరి సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని ఓజిలి మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మండలంలోని తిరుమల పూడి, కుందాం తదితర గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏర్పాటు చేసి అనంతరం వరప్రసాద్ మాట్లాడుతూ మేలైన యాజమాన్యం పద్ధతులు, తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడిన సాధించేందుకు మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. పొటాష్ ఎరువులను చివర దశలో కాకుండా మొదటి దశ నుండే వాడడం వలన చీడ పీడలు రాకుండా పురుగు మందుల వాడకం తగ్గుతుందని ఆయన తెలియజేశారు. వరిపైరు నాటిన 30-40 రోజుల వరకు పురుగు మందులు వాడకుండా ఉంటే మిత్ర పురుగులు వృద్ధి చెంది, శత్రు పురుగులను వృద్ధి అదుపులో ఉంచుతాయి అన్నారు. పురుగుమందుల వాడకం తగ్గి పెట్టుబడులు తగ్గుతాయని వ్యవసాయ అధికారి వివరించారు. రైతులకు అవగాహన లేక వరి పైరు నాటిన 10-15 రోజులకే పురుగు మందులు పిచికారి చేయడం వలన మిత్ర పురుగులు చనిపోయి శత్రు పురుగులు వృద్ధి చెందుతాయి అన్నారు. తక్కువ పెట్టుబడి తో ఎక్కువ దిగుబడులు సాధించాలంటే మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి డెన్ దీఫ్, రైతులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు సరే..
మా బ్రతుకుల పరిస్థితి ఏమిటి

- తిరుపతి జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్. శివ

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక బైరాగి పట్టెడ ఏఐటి యుసి కార్యాలయం నందు నగర ఆటో యూనియన్ లీడర్ల సమావేశం ఎస్.సురేష్ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి జిల్లా ఆటో యూనియన్ కార్యదర్శి యన్. శివ హాజరై మాట్లాడుతూ ఆగస్టు 15 రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రవేశపె డుతోంది ఇది మంచి కార్యక్రమమే అయినా మేము వ్యతి రేకం కాదు అయితే రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండు లక్షల పైగా ఆటో డ్రైవర్లు చదువుకొని ఉద్యోగాలు లేక కుటుంబాలను పోషించుకో వడానికి అప్పుడు చేసి ఆటోలు తీసుకుని స్వయం ఉపాధి రంగమైన ఆటో. ట్యాక్సీ.జీపు.వ్యాన్. డ్రైవర్లగా కుటుం బాలను పోషిం చుకుంటూ స్థిరపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు తీసుకు రావడం వలన వీరి ఉపాధి దెబ్బతింటుంది వీరికి ప్రభు త్వం ప్రత్యేకంగా ఏదైనా మార్గాలను అన్వేషించి ఆదుకో వాలని డిమా ండ్ చేశారు. నూతనంగా వస్తున్న బస్సుల్లో వీరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బస్ డిపోలో ఉపాధి అవకా శాలు వీరికి కల్పించాలన్నారు. ఎన్నికల సందర్భంగా వీరికి ఇచ్చిన వాగ్దా నాలు కూటమి ప్రభు త్వం నెరవేర్చాలని లేని పక్షంలో డ్రైవర్లను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతాం మన్నారు.

స్మార్ట్ మీటర్లు ను వెంటనే రద్దు చేయాలి

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ , సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్.

విశాలాంధ్ర - గూడూరు : ప్రమాదకర స్మార్ట్ మీటర్లు ను వెంటనే రద్దు చేయాల ని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశికుమార్ , సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జోగి శివ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని 5వ సచివాలయం వద్ద స్మార్ట్ మీటర్లుకు వ్యతి రేఖంగా ధర్నా చేపట్టారు. గూడూరు పట్టణంలోని అరుంధతీయ వాడ , అశోక్ నగర్ ప్రాంతాల్లో స్మార్ట్ మీటర్లు కు వ్యతిరేకంగా ఇంటింటికి వెళ్లి కర పత్రాలను పంపిణీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను పెడితే వాటిని తీసి పగలగొట్టడం అని చెప్పిన కూటమి నాయకులు అధికారంలోకి రాగానే అవే మీటర్లను పెడుతున్నారని ఎద్దేవా చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతారని గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట ఇప్పుడు అధిక -రంలోకి ఉన్నప్పుడు కూటమినేతలు మాట మారుస్తున్నారని వెంటనే స్మార్ట్ మీటర్లను ఏర్పార్టును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్ర మంలో ఏ. ఐ.టి. యు.సి నియోజకవర్గ అధ్యక్షులు సి.వి.ఆర్ కుమార్, టీ. రామిరెడ్డి,అడ పాల ప్రసాద్ , ఎంబేటి చంద్రయ్య , మణి, మధు, చంద్ర మోహన్, బి.చంద్రయ్య , తదితరులు పాల్గొన్నారు.

యంబియు లో ఇండక్షన్ కార్యక్రమం

విశాలాంధ్ర - చంద్రగిరి: యుండియులో ఇండక్షన్ కార్యక్రమం నిర్వహించారు. చాన్సులర్ ఎం.మోహన్ బాబు, ప్రో చాన్సులర్ విష్ణు మంచు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ నాగరాజ్ రామారావు, రిజిస్ట్రార్ డాక్టర్ సారథి తమ కెరీర్‌కు ఎంబియును ఎంచుకున్నందుకు, పాల్గొన్న విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త విద్యార్థులను స్వాగతించడానికి మోహన్ బాబు విశ్వవిద్యాలయం ఇండోర్ స్టేడియంలో తన ఫ్రెష్‌మెన్ ఇండక్షన్ ప్రోగ్రామ్ 2025ను నిర్వహించింది. ఫ్రెష్‌మెన్ డీన్ డాక్టర్ ఎన్. గిరీష్ విద్యార్థులు మరియు తల్లిదండ్రులను పలకరిస్తూ, యంబియు విశ్వవిద్యాలయాన్ని ఎంచుకున్నందుకు మరియు బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని నొక్కి చెప్పారు. ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్‌ను అనుమతించే ఫ్లెక్సిబుల్ ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ గురించి డీన్ అకాడెమిక్స్ డాక్టర్ పి. వెంకట్ రమణ విద్యార్థుల ప్రయోజనాలను వివరించారు. వివిధ బహుళజాతి కంపెనీలలో సంవత్సరానికి రు.4 లక్షల నుండి రు.60 లక్షల ప్యాకేజీలతో పనిచేస్తున్న పాత విద్యార్థుల గురించి డాక్టర్ డిల్లీ బాబు ప్రసంగించారు. శిక్షణా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనా లని, కోడింగ్ మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిం చుకోవాలని, వ్యక్తిత్వ వికాసంపై పనిచేయాలని మరియు క్రమశిక్షణను కాపాడుకోవాలని ఆయన ఫ్రెషర్లకు సూచించారు. కెరీర్ విజయాన్ని సాధించడానికి ఇవన్నీ చాలా కీలకమని ఆయన సూచించారు. చీఫ్ గ్రోత్, స్ట్రాటజీ ఆఫీసర్ వికాశ్ సింగ్, యుఎస్ఎ లోని పెన్ స్టేట్ యూనివర్శిటీతో యంబియు యొక్క మార్గదర్శక జాయింట్ డిగ్రీ ప్రోగ్రామ్ మరియు ది హిందూతో భాగస్వామ్యంతో వినూత్నమైన స్టెప్ ఇంగ్లీష్ ప్రోగ్రామ్ గురించి మాట్లాడారు. ప్రీ-ప్లేస్‌మెంట్ శిక్షణ యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. మరియు బాగా ప్లాన్ చేసుకోండి, కష్టపడి పని చేయండి మరియు విజయం సాధించండి అని విద్యార్థులను కోరారు. ముఖ్య అతిథి డాక్టర్ లవణం అంబల్ల ఏటా 15 లక్షల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల పోటీ ఉద్యోగ మార్కెట్లో వ్యక్తిత్వ నిర్మాణం మరియు ఉపాధి సామర్థ్యం గురించి నొక్కి చెప్పారు. రిక్రూటర్‌గా తన విస్తృత అనుభవం నుండి, విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాల నుండి 5000 మందికి పైగా విద్యార్థులు గత 15 సంవత్సరాలలో నియమిం చబ డ్డారు, పరిశ్రమ అంచనాలను అందుకోవడానికి కృషి చేయాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. డాక్టర్ ఎం. బాలాజీ కృతజ్ఞతలు తెలుపుతూ, గౌరవనీయులైన ఛాన్సలర్, ప్రో ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, చీఫ్ గ్రోత్ అండ్ స్ట్రాటజిక్ ఆఫీసర్ మరియు అన్ని ప్రముఖులకు వారి అమూల్యమైన సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో చురుకుగా పాల్గొన్నందుకు మరియు మద్దతు ఇచ్చినందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, డీన్‌లు, అధ్యాపకులు మరియు సిబ్బందికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగండి

ప్రెసర్స్ డే వేడుకల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-సత్యవేడు: ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యాభ్యాసంలో ముందుకు సాగాలని తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి కోరారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి అధ్యక్షతన ప్రెసర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జెల్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదవగలిగితే భవిష్యత్తు బంగారు బాట అవుతుందన్నారు. అయితే విద్యాభివృద్ధిలో అనుకున్న లక్ష్యాలు సాధించా లంటే నిరంతర శ్రమ,పట్టుదల అవసరమన్నారు. ప్రధానంగా ప్రతిరోజు అధ్యాపకులు బోది స్తున్న పాఠాలను శ్రద్ధగా విని ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రధానంగా సీనియర్ విద్యార్థులను స్ఫూర్తిదాయకంగా తీసుకొని వారి అడుగుజాడల్లో జూనియర్ విద్యార్థులు నడవాలన్నారు. ఎవరైతే క్రమశిక్షణతో విద్యఅభ్య సిస్తారో వారు ఉత్తమ ఫలితాలు సాధించడం ఖాయమన్నారు. తాను కళాశాల ప్రిన్సిపాల్గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కొన్ని మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే దాతల సహాయంతో కళాశాలకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో కళాశాల ఆడిటోరియం షెడ్డుకు చుట్టూ పిట్టగోడ నిర్మించి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్నారు. తదనంతరం క్రికెట్, వాలీబాల్, మ్యూజికల్ చైర్,కబాడీ,తదితర పోటీల్లో గెలుపొందిన 56 మంది విద్యార్థులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేట్ జనరల్ సెక్రెటరీ రవితో కలిసి ప్రిన్సిపాల్ వెంకటరామరెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ప్రసర్స్ డేను పురస్కరిం చుకొని పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగింది. విద్యార్థులందరూ సాంస్కృతిక కార్యక్ర మంలో ఉత్సా హంగా పాల్గొని ఆనందించారు. ఈ క్రమంలో జేఎల్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రవికి అధ్యాపక బృందంతో కలిసి ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి సాలువా కప్పి సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అనిల్ కుమార్, రాజేష్,సురేష్,సలీం అమీన్,దస్తగిరి,సుధీర్,గీత,కృష్ణవేణి,శివరాం,సుబ్రహ్మణ్యం,పలువురువిద్యార్థులుపాల్గొన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం : స్థానిక శ్రీ లక్ష్మీనరసింహ విద్యాసంస్థల్లో జూనియర్ కళాశా ల ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించరు. విద్యార్థులు ఉన్నత లక్ష్యా ్యలతో ముందుకెళ్లాలని, క్రమశిక్షణతోనే ఉన్నత విద్యా లక్ష్యాలు నెరవేర్చుకోవచ్చని కళాశాల కరస్పాండెంట్ ధనంజయ రెడ్డి తెలిపారు. ప్రణాళిక బద్ధంగా చదవడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని డైరెక్టర్‌దిలీప్‌కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్స్ వెంకటేష్,పురుషోత్తంప్రిన్సిపాల్ కిషోర్,వైస్ ప్రిన్సిపాల్ దుర్గాభవాని,లెక్చరర్స్ పాల్గొన్నారు.

కార్వేటి నగరం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా ఎం. జనార్దన్ రాజు నియామకం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా మాదిరాజు జనార్దన్ రాజును బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో మండల పార్టీ అధ్యక్షులు గాను, కృష్ణాపురం డ్యాం చైర్మన్ గాను, కార్వేటి నగరం ఎంపీపీ గాను పనిచేశారు. మండల టిడిపి పార్టీలో చాలా సంవత్సరాలు మంచి గుర్తింపు తెచ్చారు. దీంతో జీడి నెల్లూరు శాసనసభ్యులు వి ఎం థామస్ ఆయన పేరు ప్రతిపాదించారు. ఈ సందర్భంగా జనార్దన్ రాజు మాట్లాడుతూ జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్, అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, విద్యాశాఖ మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈయన నియామకం పట్ల పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

కట్టపైన ఉన్న పార్కుకు సింధూర్ పార్కుగా నామకరణం చేయాలి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని బైపాస్ రోడ్డు కోనేరు వద్ద కట్ట పైన ఉన్న మున్సిపల్ పార్కుకు సింధూర్ పార్కుగా నామకరణం చేయాలని కోరుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ సైనికులతో కలిసి విజ్ఞప్తి చేస్తూ కట్టపైన ఉన్న పార్కుకు సింధూర పార్క్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సైనికులు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన వీరులు ఆపరేషన్ సింధూరితో మన దేశ కీర్తి ప్రతిష్టలు సాధించిన సైనికుల త్యాగాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకోవాలని కోరడం జరిగింది సింధూర్ పార్క్ నామకరణం ఎంతగానో దోహదపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ అయూబ్ ఖాన్ సభ్యులు వి నరసింహులు కృపాకర్ నాగరాజా అమర్ నారాయణ తోట గిరిధర్ మాజీ సైనికులు కృష్ణప్ప హరి మొదటి నాన్ బాల గణేష్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీసీఇలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

పుస్తకావిష్కరణ, నిపుణుల సూచనలు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : సిఐఐ - యంగ్ ఇండియన్స్ తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో, కారకంబాడిలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఎస్ఎస్సిఈ)లో మానసిక ఆరోగ్యం, మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. రెండు విడతలుగా జరిగిన ఈ కార్యక్రమంలో 600 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ %డ% యంగ్ ఇండియన్స్ తిరుపతి చాప్టర్ చైర్ వర్ష కస్తూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మానసిక ఆరోగ్యంపై రూపొందించిన ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించారు. అమెరికా, న్యూయార్క్‌లోని కాల్గేట్ యూనివర్సిటీలో చదువుతున్న హర్షిత తాళసిలా తన ప్రాజెక్ట్ ఫర్ పీస్ భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో పెరుగుతున్న వివిధ రకాల వ్యసనాలపై అవగాహన కల్పిస్తూ, వాటి దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. వేగంగా మారుతున్న జీవనశైలిలో మానసిక ఆరోగ్య పరిరక్షణ అత్యంత అవసరమని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ కిషోర్ కె ముఖ్య వక్తగా పాల్గొన్నారు. మానసిక సమస్యలపై తన అనుభవాలను పంచుకుంటూ, విద్యార్థులకు మేధస్సు ప్రాధాన్యత, భావోద్వేగ నియంత్రణ, అవసరమైన సమయంలో సహాయం పొందే విధానాలపై విలువైన సూచనలు చేశారు. అనంతరం, విద్యార్థులతో వ్యక్తిగత కౌన్సిలింగ్ సెషన్లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయంగ్ ఇండియన్స్ తిరుపతి చాప్టర్ సభ్యులు విశ్వస్ విశ్వనాథ్, వైష్ణవి మండలం, నితిన్ డి, డాక్టర్ శివరామకృష్ణ రెడ్డి, డాక్టర్ గౌరి నందిని పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సచివాలయం ఉంది కానీ.. స్థానికులకు అందని సేవలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలో సచివాలయం ఉంది కానీ స్థానికులకు మాత్రం సేవలు అందడం లేదని వాపోతున్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుపతి స్థానిక ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు నూతన సచివాలయ భవనాన్ని నిర్మించాలని భూమి పూజ కూడా చేశారు అయినప్పటికీ ఆ పనులు ఇంకా మొదలుపెట్టలేదు డిటెప్ కొట్రస్ నందు పాత సచివాలయం ఉన్న అందులో సిబ్బంది ఉన్న ఏ సేవలకు నోచుకోని స్థానికులు స్థానిక బాలాజీ నగర్ నందు 1080 గృహాలు ఆర్.బి సెంటర్ 96 గృహాలు ఎంప్లాయిస్ కోట్రస్ ఇలా చెప్పుకుంటూ పోతే దాదాపు 20వేల నుంచి25 వేల జనాభా ఉన్న తిరుమలలో 5700 ఓటర్లు ఉన్నారు తిరుమలలో ఏ సమస్య వచ్చినా స్థానిక సచివాలయం కి వెళ్తారు కానీ ఇక్కడ మాత్రం సిబ్బంది ఉన్న సేవలు మాత్రం కరువయ్యాయి ఇందుకు సంబంధించి స్థానికులు సచివాలయం వెళ్లి వృద్ధులు వికలాంగులు ఉన్నారని అడిగితే మాకు ఏ సమాచారం తెలియదు మీరు తిరుపతికి వెళ్లాల్సిందే అని సమాధానం చెబుతున్నారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు వృద్ధులు వికలాంగులు చాలామంది ఉన్నారని తిరుపతికి వెళ్లలేని పరిస్థితి అని ఇకనైనా కూటమి ప్రభుత్వం తిరుపతి స్థానిక ఎమ్మెల్యే తిరుమల స్థానికులను గుర్తించి సచివాలయ సేవలను పునరుద్ధించాలని వాపోతున్నారు.

శ్రీవారి అన్న ప్రసాదం ట్రస్ట్ కు 10లక్షలు విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారి అన్న ప్రసాదం ట్రస్ట్ కు హైదరాబాదుకు చెందిన లీలా కుమార్ వెంకట్ నారాయణ కాజా అనే భక్తుడు 10లక్షలు విరాళం ఇచ్చారు. టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరికి 10 లక్షల చెక్కును అందజేశారు. దాత లీలా కుమార్ కు టిటిడి తరపున అదనపు ఈఓ కృతజ్ఞతలు తెలిపారు.

సర్వేకు సహకరించి ఆస్తి హక్కు పత్రాలు పొందండి

చెరివి గ్రామసభలో ఎంపీడీవో త్రివిక్రమరావు

విశాలాంధ్ర- సత్యవేడు: సర్వేకు సహకరించి ఆస్తి హక్కు పత్రాలు పొందాలని స్థానిక ఎంపీడీవో త్రివిక్రమ రావు కోరారు .బుధవారం చెరివిలో స్వామిత్వ సర్వేపై గ్రామసభ సర్పంచ్ రత్నమ్మ పరంధాం అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీవో త్రివిక్రమరావు మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే తరతరాలుగా నివసిస్తున్న వారికి ఇళ్లకు సంబంధించి హక్కు పత్రాలు లేద న్నారు.స్వామిత్వ సర్వే ఒక మంచి అవకాశం అన్నారు.ఈ సర్వే పూర్తి అయితే స్థలం కొలతలతో పాటు ఇంటి విస్తీర్ణం కూడా రికార్డయి ఆన్లైన్లో నమోదు చేస్తారన్నారు .దీనివల్ల ఇంటికి సంబంధించి ఇంటి పనులు ఎంత చెల్లించాలన్నది తేలడంతో పాటు ఆస్తి ధ్రువీకరణ పత్రాలు కూడా ఇంటి యజమానులకు అందుతుం దన్నారు.తద్వారా బ్యాంకుల్లో ఇండ్లపై రుణాలు పొందే వీలుంటుంది అన్నారు.ఇంచార్జ్ ఆర్ఐ సురేష్ మాట్లాడుతూ స్వామిత్ర సర్వే పక్కాగా పారదర్శకంగా జరుగుతుం దన్నారు.గ్రామ కంటకంలోని అన్ని భూములను సర్వే చేసి కొలతలు నమోదు చేస్తారన్నారు.అయితే దీనిపై ఎంపిటిసి రామయ్య అభ్యంతరం తెలియజేశారు.మా గ్రామంలోని కొన్ని ఇండ్లు,సరిహద్దు స్థలాలు శ్రీసిటీ పేరుతో ఎలా మారిందో ముందు తేల్చాలన్నారు. పైగా ఎలాంటి పరిహారం చెల్లించకుండా గ్రామ కంటక భూములను శ్రీసిటీకి ఇవ్వడంలో ఆంతరమేమిటిని ఆయన ప్రశ్నించారు. ముందు వీటి రికార్డులను మార్చి తదుపరి సర్వే చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ వాదనతో గ్రామస్తులు కూడా ఏకీభవించి తీర్మానం ఆమోదించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి రెడ్డి, దేవేంద్ర, వెంకటేష్,ముని చంద్రయ్య ,వెంకటేష్,జయ, శ్రీదేవి, బుజ్జ మ్మ,వెంకటయ్య ,సుభాష్,సుబ్రహ్మణ్యం,పలువురుగ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు

- సిఐడి సీఐ రంగస్వామి

విశాలాంధ్ర - దొరవారి సత్రం : దొరవరసత్రం మండల పరిధిలోని అక్కర పాక గ్రామ సమీపంలో ఉన్న అగ్రిగోల్డ్ భూములను బుధవారం తిరుపతి సిఐడి డి.ఎస్.పి పద్మలత ఆదేశాల మేరకు సీఐ రంగస్వామి రెవెన్యూ అధికారులతో కలిసి సందర్శించారు. తిరుపతి సిఐడి అటాచ్ మెంట్ లో ఉన్న అగ్రిగోల్డ్ భూములను ఎవ్వరైనా ఆక్రమించిన, సాగుచేసిన ఉపేక్షించేది లేదని సిఐ హెచ్చరించారు. అక్కరపాక గ్రామంలో సుమారు 111.65ఎకరాలు అగ్రిగోల్డ్ భూములు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయ న్నారు. కొందరు అగ్రిగోల్డ్ భూములను దున్నుతున్నారని ఫిర్యాదులు అందాయి. ఎవరైనా అలా అగ్రిగోల్డ్ భూములు సాగు చేసిన అలాంటి వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వీరుతోపాటు సిఐడి ఎస్సై ధరణిధర్ వీఆర్వో జ్ఞానేంద్ర, తదితరులు ఉన్నారు.

దేవస్థానం భూములు అక్రమిస్తే చర్యలు తప్పవు

.దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామకృష్ణ రెడ్డి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండో పట్టణ పరిధిలోని పోలయ్య గుంట వద్ద కోదండ రామాంజనేయ స్వామి దేవస్థానం కు చెందిన భూమిలో కొంతమంది ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. గూడూరు కోదండ రామాంజనేయ స్వామి దేవస్థానం కు చెందిన భూమి రెండో పట్టణ పరిధిలోని పోలయ్య గుంట వద్ద ఉన్నది ఈ భూమిని కొంతమంది ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకున్నారు. తిరుపతి జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామకృష్ణారెడ్డి,గూడూరు ఎండోమెంట్ ఆఫీసర్ రవి కృష్ణ ఆధ్వర్యంలో ఆక్రమణల తొలగింపు ను చేపట్టారు ఏసీ మాట్లాడుతూ దేవాలయ భూమికి చెందిన ఆక్రమణలను తొలగిస్తున్నామని ఆక్రమణదారులందరూ దేవాలయ భూమిని ఖాళీ చేయాలని సూచించారు. ఆక్రమణల తొలగింపులో దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు .

అమ్మవారికి వెండి తుంగవాళికల విరాళం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి కెనడాకు చెందిన దాత రమణారావు బుధవారం ప్రత్యేకంగా రెండు వెండి తుంగవాళికలను విరాళంగా అందజేశారు. సుమారు 4.144 కిలోల వెండితో తయారైన ఈ తుంగవాళికల విలువ రూ. 6 లక్షల వరకు ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఏఈవో దేవరాజులు, ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు, అర్చకులు బాబు స్వామిల సమక్షంలో దాత విరాళాన్ని ఆలయానికి అప్పగించారు. తర్వాత దాత రమణారావు కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

గణేష్ ఉత్సవాలకు పోలీసు అనుమతి తప్పనిసరి: సీఐ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:- వినాయక చవితి ఉత్స వాల నిర్వహణకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ తిమ్మయ్య తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో సీఐ తిమ్మయ్య బుధవారం గణేష్ ఉత్సవాల నిర్వహణపై పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వినా యక చవితి ఉత్సవాల నిర్వహణ అనుమతి తప్పనిసరి అవసరం. ముఖ్యంగా మండపాలు ఏర్పాటు చేయడం ఊరేగింపులు నిర్వహిం చడం బట్టి వాటికి పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు శాంతి భద్రతల సమస్యలు రాకుండా ఉత్సవాలు స్నేహ పూరితమైన వాతావరణంలో సజావుగా జరిగేలా చూడడానికి ఈ అనుమతులు తీసుకోవాలని వెల్లడించారు. మండలంలోని 28 పంచాయితీలలో యువత గణేష్ ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిం చుటకు ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేస్తారు. ఉత్సవాలు ఉత్సా హంగా నిర్వహించాలంటే పోలీసులు అనుమతులు తప్పనిసరిగా తీసుకున్న తర్వాతే ఉత్సవాన్ని ఉత్సాహంగా నిర్ణయించుకోవడానికి సాధ్యపడుతుందని వెల్లడించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవా లన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే అధిక శబ్ద కలిగించే లౌడ్ స్పీకర్లు, డీ.జే లు, అశ్లీల నృత్యాలు, అనుమతించేది లేదన్నారు ఎస్పీ ఆదేశాల మేరకే నిర్వహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినాయక మండపాల వద్ద ఊరేగింపుల వద్ద ఏర్పాటు చేయకూడదన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి విగ్రహాల వద్ద లౌడ్ స్పీకర్లు, డీజే సౌండ్ ఏర్పాటు చేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాలలో కళాశాలలో ఆసుపత్రులు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలకు ఇతర ప్రార్థన మందిరాలు ఇబ్బంది కలిగేలా చేయరాదని వివరించారు. వినాయక నిమజ్జనం యాత్రకు అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ నిఘాతో పాటు నిమజ్జనం చేయాలన్నారు. విగ్రహాలు సంబంధించిన పూర్తి వివరాలు స్టేషన్ లో వివరాలు అందించాలి. విగ్రహం ఎత్తు, నిమజ్జనం చేసే రూట్ మ్యాప్,విద్యుత్ విషయంలో పలు జాగ్రత్తలు పాటించాలన్నారు, వినాయక ఉత్సవ మండపాల ఊరేగింపులో బాణాసంచా ఉపయోగించరాదన్నారు, ఇతర వ్యక్తులు రెచ్చగొట్టే విధంగా మద్యం సేవించి ఉచ్చ నిర్వహించరాదన్నారు. గ్రామాల్లో ఎక్కువ సంఖ్యలో చదువుతున్న విద్యార్థులు కాలేజీ కుర్రవాళ్ళు రోడ్ల మీదకు వచ్చి బలవంతపు చందా వసూలు చేయడం చట్టరీత్యా నేరం, ఇష్టపూర్వకంగా ఇచ్చిన చందాలు స్వీకరించాలని వెల్లడిం చా రు. శాంతి భద్రతల సమస్యే రాకుండా మనకు ఏర్పాటు నుంచి ఊరే గింపు నిర్వహణ వరకు ప్రతిదీ పోలీసు అనుమతితోనే జరగాల న్నారు. ఉత్సవంలో గ్రామంలో ఉన్న యువకులు మంచి వాతావ రణంలో నిర్వహించాలని ప్రభుత్వ సలహా మేరకు వివరాలు అందిస్తు న్నామన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై సుధీర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అటవీ శాఖాధికారిని కలిసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు: జిల్లా అటవీ శాఖ కార్యాలయం నందు జిల్లా అటవీ శాఖాధికారి నీ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కలిశారు. నియోజకవర్గంలో పలు సమస్యలు , తీర ప్రాంతాల నందు రోడ్డు వేయుటకు అటవీ శాఖ పరిధి కింద వచ్చే వాటికి అనుమతులు మంజూరు చేయాలని పేర్కొన్నారు.

మర్రిగుంట కూడలి వద్ద లారీ బోల్తా

నిత్యం ప్రమాదాలతో మర్రిగుంట కూడలి

విశాలాంధ్ర-రేణిగుంట:తిరుపతి జిల్లా పూతలపట్టు నాయుడు పేట జాతీయ రహదారి రేణిగుంట మండలం మర్రిగుంట ప్రధాన కూడలిలో బుధవారం తెల్లవారు జామున క్యాబేజీ లారీ బోల్తా పడి ప్రమాదం చోటుచేసుకుంది. శివ బెంగళూరు నుంచి కలకత్తాకు క్యాబేజీ లోడు తీసుకెళుతున్న లారీ ప్రమాదవశాత్తు అదుపు తప్పి బోల్తా పడింది. ఆ సమయంలో వెనుక నుంచి ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. నూతనంగా ఏర్పాటు చేసిన మర్రిగుంట కూడలి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది.

కార్యకర్తలకు వైఎస్సార్సీపీ అండగా ఉంటుంది

విశాలాంధ్ర- పుత్తూరు: ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబాలకు వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని మాజీ మంత్రి ఆర్కే రోజా భరోసా ఇచ్చారు. పుత్తూరు మండలం ఉత్తరపు కండ్రిగ గ్రామ వైఎస్సార్సీపీ బూత్ కమిటీ మెంబర్ రవి కుమారుడు విమల్రాజ్(18) ఇటీవల ఆకస్మికంగా మృతి చెందాడు. బుధవారం ఆర్కే రోజా గ్రామానికి వెళ్లి విమల్రాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆప్తులను కోల్పోయినా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు పుత్తూరు మండల.పరిధిలోని.పరమేశ్వరమంగళం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త సురేష్ (చెంగారెడ్డి) ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకొన్న మాజీ మంత్రి ఆర్కే రోజా బుధవారం కర్మక్రియల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు బాస్కర్యాదవ్, వినోద్, నవీన్ యాదవ్ తీసుకెళ్లి బాధిత కుటుంబానికి అందజేశారు.

కె.శ్రీనివాస్ కు కె.ఎన్. జయమ్మ స్ఫూర్తి పురస్కారం

విశాలాంధ్ర - పలమనేరు : ఈనెల ఎనిమిదో తేదీన శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు పలమనేరు లయన్స్ క్లబ్ లో జరిగే సాహిత్య కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ సంపాదకులు, సాహితీవేత్త, సామాజిక సాహిత్య విశ్లేషకులు డాక్టర్ కె. శ్రీనివాస్ కు కె.ఎన్. జయమ్మ స్ఫూర్తి పురస్కారం అందచేస్తామని, ఈ పురస్కారం కింద జ్ఞాపిక,ఇరవై ఐదువేల రూపాయల నగదు అందచేస్తున్నట్లు రచయిత పలమనేరు బాలాజి తెలిపారు.లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పలమనేరు రచయితల సంఘం, శ్రీపురం సీతారామయ్య నాగమణి చారిటబుల్ ట్రస్ట్, మహతి ఫౌండేషన్ బైరెడ్డిపల్లి, గ్రామ సేవా సమితి, శివాడితెలుగు సాహిత్య సంస్కృతిక సమితి,జన విజ్ఞాన వేదిక, ఎ.పి. ఎన్జీవో అసోసియేషన్,పలమనేరు పరిరక్షణ సమితి,పలమనేరు ప్రకృతి మొదలైన సాహిత్య సంస్థలు, ప్రజా సంఘాలచే సంయుక్తంగా కె.శ్రీనివాస్ కు పౌర సన్మానం చేయనున్నట్టు కార్యక్రమ నిర్వాహకులు పలమనేరు బాలాజి, కె.ఎన్. నేతాజి తెలిపారు.ఈ కార్యక్రమంలో రచయితలు, కవులు , సాహిత్యాభిమానులు పాల్గొనాలని వారు కోరారు.

పశు వైద్య కేంద్రం తనిఖీ : ఏడి

విశాలాంధ్ర- చౌడేపల్లి: మండలంలోని స్థానిక పశువైద్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు రికార్డులు పరిశీలించి మండలంలోని పశువుల సోకే వ్యాధుల గురించి ప్రథమ చికిత్సలు ఎప్పటికప్పుడు చూడాలని అన్నారు పశువులకు బబ్బుల వ్యాధి చర్మవ్యాధి అలర్జీ వైరస్ దోమల వలన వచ్చే వ్యాధుల గురించి చెవి పుండ్లు వ్యాధి వచ్చినప్పుడుతీసుకోవలసిన జాగ్రత్తలు సకాలంలో టీకాలు వేయించుకోవాలి వ్యాక్సిన్లు గాలి కుంటి వ్యాధులు రాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకొని తెలిపారు పాడి రైతులు పాలతోనే జీవనం గడుపుతున్నారని పశు సంరక్షణ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో పశువైద్యా అధికారులుపవన్ కుమార్ దినేష్ రెడ్డి పశువైద్య సిబ్బంది జానకిరామ్ రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

టీడీపీ సుపరిపాలన లో తొలిఅడుగు

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలకేంద్రం చిల్లకూరు గ్రామంలో బుధవారం, గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం ముఖ్యనాయకులు తానంకి నానాజీ ఆధ్వర్యంలో, ప్రియతమ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత నారాచంద్రబాబు నాయుడు ప్రభుత్వం సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. పేదల సంక్షేమం కోసం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం , దీపం , అన్నదాత సుఖీభవ , అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ తదితర పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్న విషయం గుర్తు చేసారు. చిల్లకూరు గ్రామ అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదని ప్రకటించారు. సీనియర్ నాయకులు చిల్లకూరు పట్టాభిరెడ్డి , చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతిసంఘం అధ్యక్షులు కొండా రామచంద్రారెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట సాగు.. భూమికి ఆరోగ్యం

జిల్లా అధికారి వేణుగోపాలరావు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: పచ్చిరొట్ట వల్ల ఎరువుల ఖర్చు తగ్గడమే కాక భూమికి ఆరోగ్యం పంటకు సారవంతం వస్తుందని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు రైతులకు వివరించారు. మండలంలోని కాటూరు గ్రామంలో పీఎం ఆర్కె వి వై పథకం కింద జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారిచే రైతు శిక్షణ కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి షణ్ముఖం ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో రైతులు వ్యవసాయంలో రసానికి ఇరువులు నియోగం తగ్గించి రైతులు పచ్చి రొట్టె సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎరువుల ధరలు తరచుగా పెరుగుతున్నందున రైతులు పచ్చి రొట్టె సాగు చేసేందుకు మక్కువ చూపాలన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి శ్రీ షణ్ముగం మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ప్రస్తుతం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి మరియు పంటల బీమా పథకం, అన్నదాత సుఖీభవ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, లావణ్య, జిల్లా వనరుల కేంద్రం ఏ.ఈ.ఓ రవిప్రసాద్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కామిదొడ్డి గంగమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలం పెద్ద చల్లారగుంట పంచాయతీ కేంద్రంలోని కామి దొడ్డి గంగమ్మ దేవస్థానం నందు విగ్రహ ప్రాణ ప్రతిష్టను బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కుంభాభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగశాల కృష్ణమూర్తి రాష్ట్ర ఎంపీపీ సంఘం అధ్యక్షులు బైరెడ్డిపల్లి మండల ఎంపీపీ మొగసాల రెడ్డప్ప యువజన నాయకుడు మొగసాల శైలేష్ రెడ్డి పెద్దపంజాణి మండలం వైస్ ఎంపీపీ జి డి బాబు స్థానిక సర్పంచ్ లు నారాయణరెడ్డి నాగభూషణం రెడ్డి మరి ఎంపిటిసి రెడ్డప్ప వైస్ సర్పంచ్ మంజునాథరెడ్డి అప్పి స్వామి అమర్నాథ్ రెడ్డి రఫీ గ్రానైట్ మంజు మండల వైయస్సార్ యూత్ ప్రెసిడెంట్ మహేష్ తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మెగా రిసా అవగాహన సెమినార్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) మార్కెట్ మౌలిక సదుపాయాల సంస్థల సహకారంతో కలిసి, టైర్-2, టైర్-3 నగరాల్లో పెట్టుబడిదారుల విద్య పై అవగాహనను విస్తరించేందుకు 'మెగా ప్రాంతీయ పెట్టుబడిదారుల సెమినార్ల'ను ఆవిష్కరించిన్నట్లు సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. రామ్ మోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సెమినార్లు, పెట్టుబడిదారులకు సురక్షితమైన, బాధ్యతాయుత పెట్టుబడుల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, సెక్యూరిటీల మార్కెట్లో కొత్తగా ప్రవేశించే వారికి సరికొత్త దిశను చూపిస్తాయి. ఇప్పటికే మార్కెట్లో ఉన్న పెట్టుబడిదారులకూ సమగ్ర సమాచారాన్ని అందించి, అవగాహనతో కూడిన పెట్టుబడుల వైపు ప్రోత్సహించడమే ఈ ప్రయత్నం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. సెబీ పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడడంలో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. వాటిలో 'మెగా రిసా ' (ప్రాంతీయ పెట్టుబడిదారుల అవగాహన సెమినార్) కూడా ఒకటి. ¬ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (లీడ్ ఎంఐఐ) భాగస్వామ్యంతో సెక్యూరి టీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) 'స్మార్ట్ పెట్టుబడి-సురక్షితమైన భవిష్యత్తు వైపు' అనే ఇతివృత్తంతో మెగా రిసా (రీజినల్ ఇన్వెస్టర్ సెమినార్ ఫర్ అవేర్నెస్) ను విజయవంతంగా నిర్వహించింది. ఈ అవగాహన కార్యక్రమానికి 800 మందికి పైగా సంభావ్య పెట్టుబడిదారులు హాజరయ్యారు, ఇందులో 70% మంది మహిళలు పాల్గొన్నారని తెలిపారు.

సిపిఐ మురళిని సన్మానించిన పార్టీ నాయకులు

విశాలాంధ్ర - భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి జిల్లా ద్వితీయ మహాసభలు సూళ్లూరుపేటలో 3.4 తేదీలలో రెండు రోజులపాటు జరిగాయి ఈ సందర్భంగా తిరుపతి జిల్లా నూతన సమితి ఏర్పాటు అయింది.. తిరిగి రెండవసారి తిరుపతి జిల్లా " సిపిఐ కార్యదర్శిగా - పి మురళి" ఎన్నికయ్యారు వారిని రేణిగుంట అంబేద్కర్ విగ్రహం ఎదుట రేణిగుంట మండల నాయకత్వం సత్కరించడం జరిగిందని రేణిగుంట మండల పార్టీ కార్యదర్శి వైఎస్ మనీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జయలక్ష్మి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ చంద్రశేఖర్ రెడ్డి మండల నాయకులు కార్తీక్ సెల్వ సుబ్బరాజు చంద్రకళ అమ్ములు భాను రమణ గంగా మనీ అమ్ములు మున్ని గంగాధరం వేలంగని రతనమ్మ వెంకటమ్మ శివగామి రాణమ్మ మునెమ్మ రాజేశ్వరి రాములమ్మ గంగా తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్య కోసం విద్యాశక్తి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: వెనుకబడిన విద్యార్థులు మరుగున పడిపోకుండా మెరుగైన విద్య అందించడం కోసం విద్యా శక్తి కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నదని రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయుడు పూడి ధనంజయ ఆధ్వర్యంలో జూమ్ యాప్ ద్వారా అందిస్తున్న విద్యా శక్తి కార్యక్రమం పై విద్యార్థులకు రెండవ మండల విద్యాశాఖ అధికారి వివరించారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యాశక్తి తో పదో తరగతి విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు పదో తరగతి ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించడానికి విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు 'విద్యాశక్తి' కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ అభ్యాసంలో వెనుకబడితే వారికి సహాయం చేయడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్వీసీఇలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

పుస్తకావిష్కరణ, నిపుణుల సూచనలు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : సిఐఐ - యంగ్ ఇండియన్స్ తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో, కారకంబాడిలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఎస్వీసిఈ)లో మానసిక ఆరోగ్యం, మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. రెండు విడతలుగా జరిగిన ఈ కార్యక్రమంలో 600 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ %c% యంగ్ ఇండియన్స్ తిరుపతి చాప్టర్ చైర్ వర్ష కస్తూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మానసిక ఆరోగ్యంపై రూపొందించిన ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైయంగ్ ఇండియన్స్ తిరుపతి చాప్టర్ సభ్యులు విశ్వస్ విశ్వనాథ్, వైష్ణవి మండలం, నితిన్ డి, డాక్టర్ శివరామకృష్ణ రెడ్డి, డాక్టర్ గౌరి నందిని పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సర్వేకు సహకరించి ఆస్తి హక్కు పత్రాలు పొందండి:ఎంపిడివో

విశాలాంధ్ర- సత్యవేడు: సర్వేకు సహకరించి ఆస్తి హక్కు పత్రాలు పొందాలని స్థానిక ఎంపీడీవో త్రివిక్రమ రావు కోరారు.బుధవారం చెరివిలో స్వామిత్వ సర్వేపై గ్రామసభ సర్పంచ్ రత్నమ్మ పరంధాం అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీవో త్రివిక్రమరావు మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే తరతరాలుగా నివసిస్తున్న వారికి ఇళ్లకు సంబంధించి హక్కు పత్రాలు లేదన్నారు.స్వామిత్వ సర్వే ఒక మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి రెడ్డి, దేవేంద్ర, వెంకటేష్, మునిచంద్రయ్య, వెంకటేష్,జయ, శ్రీదేవి,బుజ్జమ్మ,వెంకటయ్య,సుభాష్,సుబ్రహ్మణ్యం, పలు వురు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనరుగా భవానీప్రసాద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘ కమిషనరుగా పి.భవానీప్రసాద్ ను నియమిస్తూ ఆ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది మంది కమిషనర్లను బదిలీ చేశారు. ఇందులో భాగంగా వెలగపూడి డీఎంఏ కార్యాలయంలో సెక్షన్ ఆఫీసరుగా బాధ్యతలు చూస్తున్న భవానీ ప్రసాద్ ను శ్రీకాళహస్తికి కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఇక్కడ కమిషనరుగా పని చేస్తున్న గిరికుమార్ రెండు నెలల కిందట ఉద్యోగ విరమణ చేశారు. దీంతో అప్పటి నుంచి ఇన్ చార్జి కమిషనరుగా డీఈ సంజీవకుమార్ వ్యవహరించే వారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తికి ప్రభుత్వం రెగ్యులర్ కమిషనరును నియమించింది.

తొట్టంబేడు ఎస్ఐగా బలరామ్

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు ఎస్ఐగా కె.బలరామ్ బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పని చేస్తున్న రామాంజనేయులును రెండు రోజుల కిందట వీఆర్ కు పంపారు. ఈ నేపథ్యంలో బలరామ్ ను తొట్టంబేడుకు బదిలీ చేశారు.

విద్యార్థులు ఉన్నత లక్షాలను ఎంచుకోవాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలనుత ఎంచుకుని ముందుకు సాగాలని శ్రీకాళహస్తి ఎంఈవో భువనేశ్వరి అన్నారు. శ్రీకాళహస్తి మండలం ఈశ్వరయ్యకాలనీ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠ శాల విద్యార్థులకు బుధవారం ఎస్ఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాప కులు, తొట్టంబేడు జడ్పీ ఉన్నత పాఠశాల సహాయకులు మోహన్‌రావు తన సొంత నిధులు రూ.5వేలు వెచ్చించి గుర్తింపు కార్డులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ అభ్యర్థన మేరకు గ్రామీణ ప్రాంతాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు గుర్తింపుకార్డులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మోహన్‌బాబు, ఈశ్వరయ్యకాలనీ ప్రధానోపాధ్యాయులు పోతురాజు, ఉపాధ్యా యులు లక్ష్మి, రాజా రాణి, జ్యోతిదేవి, శిరీష, ఫౌండేషన్ సభ్యులు వెంకయ్యబాబు, మునిశేఖర్, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కట్ట పైన ఉన్న పార్కుకు సింధూర్ పార్కుగా నామకరణం చేయాలి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని బైపాస్ రోడ్డు కోనేరు వద్ద కట్ట పైన ఉన్న మున్సిపల్ పార్కుకు సింధూర్ పార్కుగా నామకరణం చేయాలని కోరుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ సైనికులతో కలిసి విజ్ఞప్తి చేస్తూ కట్టపైన ఉన్న పార్కుకు సింధూర్ పార్క్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సైనికులు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన వీరులు ఆపరేషన్ సింధూరితో మన దేశ కీర్తి ప్రతిష్టలు సాధించిన సైనికుల త్యాగాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకోవాలని కోరడం జరిగింది సింధూర్ పార్క్ నామకరణం ఎంతగానో దోహదపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ అయూబ్ ఖాన్ సభ్యులు వి నరసింహులు కృపాకర్ నాగరాజా అమర్ నారాయణ తోట గిరిధర్ మాజీ సైనికులు కృష్ణప్ప హరి మొదటి నాన్ బాల గణేష్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని సేవలో ప్రముఖులు

విశాలాంధ్ర - పూతలపట్టు : పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం. శ్రీ స్వామి వారిని దర్శించుకున్న సినీ నటి రమ్యకృష్ణ స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని అందజేసిన సూపరిటెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఉన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని డి.ఆర్. డబ్ల్యూ కళాశాలలో రోటరీ క్లబ్, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ .సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు దంత పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం దంత వైద్యశాల సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హనుమంత రావు , వైస్ ప్రిన్సిపాల్ గాయత్రి, కళాశాల సిబ్బంది , డాక్టర్ నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తప్పవు

సిఐడి సీఐ రంగస్వామి

విశాలాంధ్ర - దొరవారి సత్రం : దొరవరసత్రం మండల పరిధిలోని అక్కర పాక గ్రామ సమీపంలో ఉన్న అగ్రిగోల్డ్ భూములను బుధవారం తిరుపతి సిఐడి డి.ఎస్.పి పద్మలత ఆదేశాల మేరకు సీఐ రంగస్వామి రెవెన్యూ అధికారులతో కలిసి సందర్శించారు. తిరుపతి సిఐడి అటాచ్ మెంట్ లో ఉన్న అగ్రిగోల్డ్ భూములను ఎవ్వరైనా ఆక్రమించిన, సాగు చేసిన ఉపేక్షించేది లేదని సిఐ హెచ్చరించారు. అక్కరపాక గ్రామంలో సుమారు 111.65ఎకరాలు అగ్రిగోల్డ్ భూములు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయన్నారు. కొందరు అగ్రిగోల్డ్ భూములను దున్నుతున్నారని ఫిర్యాదులు అందాయి. ఎవరైనా అలా అగ్రిగోల్డ్ భూములు సాగు చేసిన అలాంటి వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వీరుతోపాటు సిఐడి ఎస్సై ధరణిధర్ వీఆర్వో జ్ఞానేంద్ర, ఉన్నారు

విద్యార్థులకు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం :స్థానిక శ్రీ లక్ష్మీనరసింహ విద్యాసంస్థల్లో జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని, క్రమశిక్షణతోనే ఉన్నత విద్యా లక్ష్యాలు నెరవేర్చుకోవచ్చని కళాశాల కరస్పాండెంట్ ధనంజయ రెడ్డి తెలిపారు. ప్రణాళిక బద్ధంగా చదవడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని డైరెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ వెంకటేష్, పురుషోత్తం ప్రిన్సిపాల్ కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ దుర్గాభవాని ,లెక్చరర్స్ పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు

- వ్యవసాయ అధికారి

విశాలాంధ్ర- ఓజిలి: వరి సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని ఓజిలి మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మండలంలోని తిరుమల పూడి, కుందాం తదితర గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏర్పాటు చేసి అనంతరం వరప్రసాద్ మాట్లాడుతూ మేలైన యాజమాన్యం పద్ధతులు, తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడిని సాధించేందుకు మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. రైతులకు అవగాహన లేక వరి పైరు నాటిన 10-15 రోజులకే పురుగు మందులు పిచికారి చేయడం వలన మిత్ర పురుగులు చనిపోయి శత్రు పురుగులు వృద్ధి చెందుతాయి అన్నారు. తక్కువ పెట్టుబడి తో ఎక్కువ దిగుబడులు సాధించాలంటే మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి డెన్ దీఫ్, రైతులు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర- పుత్తూరు: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని పుత్తూరు డీఐఈవో మహేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో డివిజన్ పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా చూడాలన్నారు. వంద శాతం ఫలితాలు సాధించడానికి సిలబస్ నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని, విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో ఫైనింగ్ స్టార్స్ ఎక్కువ మంది ఎంపికైయ్యేటట్లు బోధనలు ఉండాలన్నారు. ప్రతి మండలానికి ఇద్దరు నోడల్ ప్రధానోపాధ్యాయులను నియమించడం జరిగిందని వెల్లడించారు. ప్రతి విద్యార్థి మధ్యాహ్న భోజనం చేసేటట్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు తిరుమలరాజు. బాలసుబ్రమణ్యంలు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు సరే

మా బ్రతుకుల పరిస్థితి ఏమిటి తిరుపతి జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్. శివ డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక బైరాగి పట్టెడ ఏఐటియుసి కార్యాలయం నందు నగర ఆటో యూనియన్ లీడర్ల సమావేశం ఎస్.సురేష్ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి జిల్లా ఆటో యూనియన్ కార్యదర్శి యన్. శివ హాజరై మాట్లాడుతూ ఆగస్టు 15 రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రవేశపెడుతోంది ఇది మంచి కార్యక్రమమే అయినా మేము వ్యతిరేకం కాదు అయితే రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండు లక్షల పైగా ఆటో డ్రైవర్లు చదువు కొని ఉద్యోగాలు లేక కుటుంబాలను పోషించుకోవడానికి అప్పుడు చేసి ఆటోలు తీసుకుని స్వయం ఉపాధి రంగమైన ఆటో.ట్యాక్సీ. జీపు.వ్యాన్. డ్రైవర్లుగా కుటుంబాలను పోషించుకుంటూ స్థిరపడ్డారు మహిళలకు ఉచిత బస్సు తీసుకు రావడం వలన వీరి ఉపాధి దెబ్బతింటుంది వీరికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఏదైనా మార్గాలను అన్వేషించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాము నూతనంగా వస్తున్న బస్సుల్లో వీరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి బస్ డిపోలో ఉపాధి అవకాశాలు వీరికి కల్పించాలి ఎన్నికల సందర్భంగా వీరికి ఇచ్చిన వాగ్దానాలు కూటమి ప్రభుత్వం నెరవేర్చాలి లేని పక్షంలో డ్రైవర్లను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతాం అన్నారు

రోడ్ల మరమ్మతులను పూర్తి చేయించండి

విశాలాంధ్ర- ఏర్పేడు : తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పాపానాయుడు పేటలో ఈ నెల 8వ తేదీ నుంచి అత్యంత వైభవంగా జరాయబోయే ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామి వారి తిరునాళ్ళు సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ దేవాలయంకు చేరుకుంటారు. భక్తులకు,ప్రజలకు అంతరాయం కలిగేలా ఉన్న రోడ్ల మరమ్మతులను పూర్తిచేయాలని సిపిఐ ఏర్పేడు మండల కార్యదర్శి సర్దార్ శివకుమార్ కలెక్టర్ గారికి పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. పాపానాయుడు పేట నుండి టీసీఎల్ కంపెనీకి వెళ్ళు కూడలి వరకు రోడ్లు చాలా దెబ్బతిన్నాయని చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లన్నీ కూడా గుంతలతో జలమయం అయిపోతున్నాయి అన్నారు .ఈ తిరణాలు సందర్భంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండాఉండేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి రోడ్ ల మరమ్మత్తులు పూర్తి చేయవలసిందిగా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు.

విశ్వం హైస్కూల్లో ఘనంగా గ్రీన్ డే

విశాలాంధ్ర- తిరుపతి: ప్రకృతిని ప్రేమించండి పచ్చదనాన్ని ప్రోత్సహించండి అనే ఉద్దేశంతో విశ్వం హైస్కూల్, జీవకోనలో నేడు ఘనంగా గ్రీన్ డే జరుపుకున్నారు.విద్యార్థులు అందరూ పచ్చని వస్త్రధారణలో తళుక్కున మెరిశారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే గృహోపయోగ వస్తువులతో చేసిన ఆకర్షణీయమైన హ్యాండ్‌క్రాఫ్ట్ ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చెట్ల ప్రాముఖ్యతపై పాటలు, నాటికలు, స్వయంగా పెంచిన మొక్కల ప్రదర్శన వంటి అనేక సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పచ్చదనం వల్ల ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమవు తుందని ఉపాధ్యాయులు వివరించారు.విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్. విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ "పిల్లల్లో చిన్న నాటి నుంచే పర్యావరణ స్నేహ పూర్వక దృక్పథాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం గ్రీన్ డే జరుపుకుంటున్నాం" అని పేర్కొన్నారు.పిల్లలు మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు ప్రాముఖ్యత ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో పచ్చదనం పరిరక్షణకు మార్గదర్శకులుగా మారతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎస్వీడబ్ల్యూ మహిళా జూనియర్ కళాశాలను పరిశీలించిన టిటిడి ఛైర్మన్

విద్యార్థినుల హాస్టల్ సౌకర్యాల పెంపుకు ఆదేశం

విశాలాంధ్ర - తిరుపతి : ఎస్వీడబ్ల్యూ మహిళా జూనియర్ కళాశాలలో అత్యవసరమైన పనులను సకాలంలో పూర్తి చేయాలని టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు ఆదేశించారు. మహిళా జూనియర్ కళాశాల జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, టిటిడి బోర్డు మెంబర్ శ్రీ జి. భానుప్రకాష్ రెడ్డి కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ మాట్లాడుతూ, మహిళా జూనియర్ కళాశాలలో విద్యార్థినుల సమస్యలు తన దృష్టికి వచ్చాయని, విద్యార్థినులు ప్రాథమిక అవసరాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కళాశాలలోని సమస్యలను టిటిడి జేఈవో, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తన దృష్టికి తీసుకువచ్చారని, వాటి అన్నింటిపై నివేదిక తయారు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. విద్యార్థినులు చదువుకునేందుకు కళాశాల పరిసరాలు చాలా బాగున్నాయన్నారు. అదేవిధంగా ఈ కళాశాలలో ఉత్తీర్ణత శాతం చాలా అద్భుతంగా ఉందని అభినందించారు. ముఖ్యంగా కళాశాలలో విద్యార్థినులకు హాస్టల్ సామర్థ్యాన్ని, వసతి సౌకర్యాన్ని పెంచాలని, వైద్య సౌకర్యాల పెంపు, వేడి నీటి కోసం సోలార్ వాటర్ హీటర్స్, ఈ - లెర్నింగ్ సెమినార్ హాల్ ఏర్పాటు, హాస్టల్ లో మరమ్మతులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ సౌకర్యం తదితర అంశాలపై అధికారులు నివేదిక తయారు చేసి కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు టిటిడి ఛైర్మన్ సూచించారు. అంతకుముందు టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు అధికారులతో కలిసి కాలేజీ పరిసరాలను, వంట గది, హాస్టల్ ప్రాంతాలను తనిఖీ చేశారు. అటు తరువాత విద్యార్థినులు, తల్లిదండ్రులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఈవో శ్రీ వెంకట సునీల్, ప్రిన్సిపాల్ డా. సి. భువనేశ్వరి, ఎస్.ఈ శ్రీ మనోహరం తదితరం అధికారులు పాల్గొన్నారు.

ఆగస్టు 15 నాటికి..

సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేస్తాం

సింగిల్ విండో ఛైర్మన్ల ప్రమాణోత్సవంలో ఎమ్మెల్యే అమర్

విశాలాంధ్ర - వి. కోట : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పటికే దాదాపు పూర్తి చేశామని ఈనెల పదహైదవ తేదీనాటికి ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల ను సూపర్ హిట్ చేస్తామని స్థానిక ఎమ్మెల్యే ఎన్. అమర్నాథరెడ్డి అన్నారు. బుధవారం వి. కోట మండలం లోని రెండు సింగిల్ విండో బ్యాంకు లకు నూతనంగా ప్రభుత్వం నియమించిన ఛైర్మెన్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి. కోట సింగిల్ విండో ఛైర్మెన్‌గా నారాయణ స్వామి తో పాటు ఇద్దరు డైరెక్టర్లు, ముదరందొడ్డి సింగిల్ విండో ఛైర్మన్ గా హరినాథ్ రెడ్డి తో పాటు ఇద్దరు డైరెక్టర్ల చేత తనే స్వయంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వి. కోట ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో ఇప్పటికే నాలుగు వేల పెన్షన్, ఉచిత సిలిండర్లు, తల్లికి వందనం తో పాటు కేంద్ర ప్రభుత్వం తో కలిసి ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఏడు వేలు అందజేశామని త్వరలో రెండు, మూడో విడతల ద్వారా ఇచ్చిన హామీ మేరకు రూ ఇరవై వేలు ఇస్తామని అన్నారు. ఇతర రాష్ట్రాల లా కాకుండా త్వరలోనే అంటే ఈ నెల పదైదో తేదీనుండి కుప్పం నుండి శ్రీకాకుళం వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ప్రయాణించేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని ఈ విధంగా సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేయనున్నట్లు తెలిపారు. వైయస్ జగన్ ప్రభుత్వం లో రాష్ట్రం దివాలా తీసిందన్నారు. మద్యం పైన ఎంత దోచుకున్నారో. మద్యం ద్వారా ఎంతమంది ఆరోగ్యాలు పాడుచేశారో అర్థం చేసుకోవచ్చున్నారు. వి. కోట కర్నాటక సరిహద్దు లో ఉందని వైఎస్ ప్రభుత్వం లో నాసిరకం మద్యం తాగలేక ఇక్కడ నుండి మద్యం తాగే వారు కర్నాటక కు తరలే వారని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం నాణ్యమైన మద్యం అందిస్తుండటంతో సమీప కోలారు జిల్లా లోని వ్యాపారం తో మన రాష్ట్రంలో ఆదాయం వస్తోందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, మాజీ జెడ్పీటీసీ చేదప్పు, క్లస్టర్ ఇన్చార్జి రాంబాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు ఆర్. ధీరజ్,సోము,మురుగేష్, లక్ష్మణ్, ముకుంద నాయుడు, సతీష్, అమర, మురళీ, గౌస్ పీర్, అప్పాల్లు, ఇక్బాల్,సయ్యద్ బాష, మూసా, సీనియర్ నాయకులు ఓబుల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన తెప్పోత్సవం - పురవీధుల్లో ఊరేగిన శ్రీసీతా కోదండ రాములవారు

విశాలాంధ్ర - కార్వేటినగరం: సంస్థానాధీశుల ప్రసిద్ధి కార్వేటినగరంలో వెలసి ఉన్న సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో టీటీడీ ఆధ్వర్యంలో బుధవారం తెపోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమైయింది. ఈ సందర్భంగా ఆలయ ఆవరణంలో వెలసి ఉన్న సీతా సమేత శ్రీ కోదండరాముల వారిని వేకువ జామున సుప్రభాత సేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాల, అర్చన వంటి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి మూల విరాట్టు పట్టు వస్త్ర సుగంధర భరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు ధర్శన భాగ్యం కల్పించారు. ఉదయం 9 గంటలకు శ్రీసీతాకోదండరాముల వారి ఉత్సవ విగ్రహాలతో పాటు లక్ష్మణ, ఆంజనేయ స్వామివారి విగ్రహాలకు వేద పండితులు వేద మంత్రాల నడుమ పాలు, పెరుగు, తేనే, పసుపు, చందనం, నారికేళీ జలాలు వంటి సుగంధ ద్రవాలతో తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై కొలువు దీర్చి పుర వీధుల్లో మంగళవాయిద్యాల నడుమ పుర వీధుల్లో వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సంస్థానాధీశులు నిర్మాణం చేపట్టి స్కంధ పుష్కరిణీలో టీటీడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెప్పపై స్వామివారిని ప్రతిష్ఠించి మేళ, తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా తెప్పోత్సవం నిర్వహించారు. స్వామి వారు తెప్పపై విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సురేష్కుమార్, వేద పండితులు శబరీష్, రమేష్, గోపాలాచారి, షరాబ్ బాబుసురేష్, టీటీడీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

నూతన విద్యార్థులకు ఘన స్వాగతం

"అధ్యాయ్ 2025" పరిచయ కార్యక్రమం విజయవంతంగా జరిగింది

విశాలాంధ్ర - చిత్తూరు : ది అపోలో యూనివర్సిటీ బుధవారం "అధ్యాయ్ 2025" పేరుతో నూతన విద్యార్థుల కోసం ప్రత్యేక ఇన్‌డక్షన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. హెచ్. వినోద్ భట్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన డా. వినోద్ భట్, ఉత్తమ విద్య, క్రమశిక్షణ మరియు మానవీయ విలువల ప్రాముఖ్యతపై ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. "విద్యార్థుల కలల్ని నెరవేర్చేందుకు అపోలో యూనివర్సిటీ ఒక ఆదర్శ వేదిక"గా నిలుస్తుందన్నారు. విద్యార్థుల నైపుణ్యాల పెంపునకు దోహదపడే క్లబ్‌లు, ఇన్నోవేషన్ సెంటర్లు, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సెంటర్ మొదలైన ఎన్నో సౌకర్యాలను ఉపయోగించు కోవాలని సూచించారు. యూనివర్సిటీ స్థాపించిన అతితక్కువ కాలంలో ప్రపంచ ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొన్నామని, వాటిని విద్యార్థులు ఉపయోగించుకొని భవిష్యత్తుకు బంగారుబాట వేసుకోవాలని కోరారు. అపోలో గ్రూప్ వ్యవస్థాపకుడు డా. ప్రతాప్ సి. రెడ్డి జీవితాన్ని విద్యార్థులకు పరిచయం చేస్తూ, తమ సొంత ప్రాంతానికి సేవలందించాలనే లక్ష్యంతో ఆయన ఎలా ఈ సంస్థను స్థాపించారో వివరించారు. "ఉత్తమ వసతులు, నిపుణులైన ఫ్యాకల్టీతో అపోలో యూనివర్సిటీ నాణ్యమైన విద్య అందిస్తోంది" అని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు మాట్లాడుతూ... తల్లిదండ్రులు తరచూ విద్యార్థుల హాజరు, ప్రగతిని నిశి తంగా పరిశీలించాలని సూచించారు. విద్యాపరమైన అన్ని విషయాలలో యూనివర్సిటీ పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, శాఖాధిపతులు, కోర్సు కోఆర్డినేటర్లు, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. యూనివర్సిటీ విద్యార్థుల విద్యా ప్రస్థానానికి అనుకూల వాతావరణం సృష్టించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వ్యవస్థ, అకాడమిక్ విధానాలు, విద్యార్థి సేవలు, వివిధ క్లబ్‌లు, కమిటీలు మరియు క్యాంపస్ జీవితం గురించి విద్యార్థులకు తెలియజేయనున్నారు. కార్యక్రమంలో సీఓఓ నరేష్‌కుమార్‌రెడ్డి, ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ సేతురామన్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ డా. డి. జగదీశన్, హెల్త్ సైన్సెస్ డీన్ డా. కె. భాస్కర్ రెడ్డి, మేనేజ్‌మెంట్ డీన్ డా. రామయ్య ఇటుమల్ల, అకడెమిక్ డిప్యూటీ డైరెక్టర్ డా. వివేకానందన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన సంస్కృత వారోత్సవాలు

సంస్కృత వారోత్సవంతో సంస్కృత భాషా అభివృద్ధి సాధ్యం పూజ్యశ్రీ స్వామి భద్రేశదాసు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సంస్కృత వారోత్సవాల ప్రారంభోత్సవం విశ్వవిద్యాలయం పరిధిలోని చెలికాని అన్నారావు సభాభవనంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీస్వామి నారాయణ సంప్రదాయానికి చెందిన అక్షరపురుషోత్తమ ధామ్, న్యూఢిల్లీ అధ్యక్షులు పూజ్యశ్రీ స్వామి భద్రేశదాసు ప్రధాన అతిథిగా విచ్చేసి దీపప్రజ్వలన చేసి, అనుగ్రహభాషణం చేశారు. ఆయన మాట్లాడుతూ "సంస్కృతం ఆధునిక సమాజానికి దిక్సూచి, ఇది జీవన విధానాన్ని తీర్చిదిద్దే దివ్యభాష," అని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఇండికా ఉపకులపతి డా. పాతూరి నాగరాజు పాల్గొన్నారు. "సంస్కృతం భారతీయ జ్ఞాన పరంపరకు మూలస్తంభం, ప్రతి విద్యార్థి ఈ భాషను గౌరవంగా అభ్యసించి సమాజానికి సమర్పించాలి" అని పిలుపునిచ్చారు. రాష్ట్రపతి పురస్కార గ్రహీత,కొంపెల్ల రామసూర్యనారాయణ సంస్కృత భాష ఔన్నత్యాన్ని వివరిస్తూ, ఇది శాశ్వత జ్ఞానాన్ని అందించే భాష అని అన్నారు. విశ్వవిద్యాలయ కులపతి జి.ఎస్ఆర్. కృష్ణమూర్తి మాట్లాడుతూ, "ఈ వారోత్సవాల ద్వారా సంస్కృతాన్ని ప్రజల మధ్యకి తీసుకెళ్లే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాం" అని తెలిపారు. రిజిస్ట్రార్ శ్రీ కె. వెంకటనారాయణ రావు మాట్లాడుతూ, సంస్కృత భాష వల్ల సంస్కృతి ఏర్పడుతుందని, ఇది వ్యక్తిని ఉత్తమ సంస్కారంతో తీర్చిదిద్దుతుందన్నారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తిరుపతి, చిత్తూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, వడమాలపేట, నగరి, నారాయణవనం, నాగలాపురం, వరదయ్యపాలెం, వాకాడు, చిట్టమూరు, పెళ్ళకూరు, డక్కిలి, వెంకటగిరి రూరల్, ఎర్రవారిపాలెం, ఐరాల, తవణంపల్లి, యాదమరి, శాంతిపురం, గుడిపల్లి.
వివరాలకు: 9490952134